నవతెలంగాణ
నమ్మదగిన తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
గురువారం | జూలై 18, 2024 | www.navatelangana.com

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశం మేరకు.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పాలనలో జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని 60 మంది లబ్దిదారులకు బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాద్మి శివకుమార్, జడ్చర్ల మండల అధ్యక్షులు బుర్ల వెంకటయ్య , జడ్చర్ల టౌన్ అధ్యక్షుడు మినహాజోద్దీన్ , మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం, నిత్యానందం మలిక్ షాకీర్ , రవి శంకర్ , లక్ష్మమ్మ, కౌన్సిలర్లు రమేష్, శ్రావణి శ్యామ్ , ఎర్ర ఆనంద్, అనుప కృష్ణయ్య, భాస్కర్ రెడ్డి, తుంగ రఘు, గడ్డం బెన్ని , వన్న కృష్ణయ్య కాజా అలీముద్దీన్ ,పవన్, రఘు , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల అడుగుజాడల్లో నడవాలి

- మండల అధ్యక్షుడు బోయిని గోపాల్

నవతెలంగాణ- గండీడ్

ప్రతి ఒక్కరూ మహనీయుల అడుగుజాడల్లో నడవాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు బోయిని గోపాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పండుగ సాయన్న130 వ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంకుశ పాలనలో పెత్తందారుల దోపిడీ, అరాచకాలను అరికట్టడానికి పోరాడిన ఒకే ఒక్క వ్యక్తి పండుగ సాయన్న అని అన్నారు. ప్రతి ఒక్కరూ కుల,మత , వర్గ బేధాలు లేకుండా కలిసికట్టుగా మన హక్కుల కోసం పోరాటం చేద్దామని, హక్కులను సాధించుకున్నప్పుడే మనమందరం అభివృద్ధి చెందుతామన్నారు.నిజాం పాలనలో వాళ్లకు ఎదురు నిలబడి వాళ్ల సంపదలు దోచి బడుగు, బలహీన వర్గాలకు పంచి పెట్టిన వ్యక్తి పండుగ సాయన్న అన్నారు. అందుకే ప్రతి ఒక్కరు పండుగ సాయన్న ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు గిర మోని అంజయ్య, బంటు ఆంజనేయులు. దోమ వెంకటేష్, మాజీ సర్పంచ్ హనుమంతు, రఘు, మాజీఎంపీటీసీ బాలయ్య, రామచంద్ర రెడ్డి, శ్రీధర్, ముదిరాజ్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

రుణమాఫీకి పాస్ పుస్తకమే ప్రామాణికం

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు , దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీకి రైతుల పాస్ పుస్తకమే ప్రామాణికమని దేవరకద్ర శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీ. మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన మాట , వరంగల్ రైతు డిక్లరేషన్లు ప్రకారం రెండు లక్షల రుణమాఫీతో బుధవారం రైతు కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని, మరోసారి నిరూపించుతున్నామని అన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. బుధవారం సాయంకాలం నాలుగు గంటలకు లక్ష రూపాయలు ఏకకాలంలో రైతుల అకౌంట్లో నేరుగా జమ చేస్తున్నామని తెలిపారు. కళ్ళు లేని కబోదులుగా బీజేపీ నాయకులు, ప్రజలు చీకొట్టి పారిపోయిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై అవాక్కులు, చివాక్కులు పలుకుతున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్న విషయం వాళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రుణమాఫీకి ఎక్కడ కూడా మేము రేషన్ కార్డు ప్రామాణికంగా చెప్పలేదని అది కొంతమంది నచ్చని వాళ్లు తమపై చేసిన ఆరోపణ తప్పా మరొకటి కాదని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎక్కడ రుణమాఫీ చేశారో.. ఇక్కడి పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ చెప్పాలని ప్రశ్నించారు. టీఆర్ఎస్ ఓట్లతో గెలిచిన ఆమె తమకు రాజకీయాలు నేర్పవలసిన అవసరం లేదన్నారు. దేశాన్ని పాలిస్తున్న బీజేపీ నాయకులు బడాపర్ సాంఘిక వేతలకు రుణాలు మాఫీ చేస్తూ రైతులకు ఏ ఒక్క పని చేయడం లేదన్నారు. నల్ల చట్టాలు తెచ్చి ఇప్పటికే రైతులను నిండా ముంచారని ఆరోపించారు. దేశంలోనే రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసిన రాష్ట్రం మన తెలంగాణ అని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో మీడియా సెల్ కన్వీనర్ బెనహర్ అనిరుద్ రెడ్డి ఫయాజ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత ఏకలవ్యుడు : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

స్ఫూర్తి ప్రదాత ఏకలవ్యుడు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు . గురువారం పద్మావతి కాలనీలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురువు లేకపోయినా అర్జునుడికి సమఉజ్జిగా ఆయన విలువిద్యలో రాణించారని, పట్టుదల కలిగి, మంచి సంకల్పం బలంగా ఉంటే ఏదైనా సాధ్యమే అని ఆనాడే ఆయన చాటి చెప్పారని తెలిపారు.ఆయన జీవితమే నేటి భారతీయులకు స్ఫూర్తి కావాలని ఆకాంక్షించారు. మంచి చదువులు మనకు గౌరవాన్ని పెంచుతాయని, ఎవరూ కూడా చదువును నిర్లక్ష్యం చేయరాదనీ, రాజ్యాంగం ఇచ్చిన హక్కు ద్వారా మనకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటన్నింటినీ ఈ ఏకలవ్యుడి స్ఫూర్తితో అందరూ ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, బాలయ్య, సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, సత్తూరు చంద్రకుమార్ గౌడ్ సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, పొన్నకల్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పండుగ సాయన్నకు ఘన నివాళి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ పట్టణంలోనీ అంబేద్కర్ విగ్రహం దగ్గర తెనుగోళ్ల విద్యావంతుల వేదిక అధ్యక్షులు డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ ఆధ్వర్యంలో తెలంగాణ సమాజం గర్వించదగిన వీరుడు, తెనుగోళ్ల పండుగ సాయన్న జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజంలో అరాచకాలు రాజ్యమేలుతున్నప్పుడు కాలం కడుపు చేసుకొని చరిత్ర పుటల్లో నిలిచిపోయే వీరులకు జన్మనిస్తుందన్నారు. 1860 కాలంలో తెలంగాణ ప్రాంతంలో భూములను మొత్తం తమ చేతుల్లో ఉంచుకొని నిరంకుశ పాలన కొనసాగిస్తున్న భూస్వాములు, దొరలు, దేశముఖ్ లు,పటేల్ లు, పట్వారిలు ఒక వర్గంగా ఉంటే, 90 శాతం మంది పేద ప్రజలు బానిసత్వం, వెట్టిచాకిరితో, కటిక పేదరికంతో బతుకును వెళ్లదీస్తున్న పరిస్థితుల్లో పాలమూరు జిల్లాలో మెరుగోనిపల్లిలో పండుగ సాయన్న జన్మించారన్నారు. మెరుగోని పల్లి లోని పటేళ్లు తమ రెండెకరాల భూమిని, పంటను ఆక్రమించుకోవడమే కాకుండా తమ తల్లిదండ్రులను కొట్టి, తన చిన్నమ్మను అత్యాచారం చేసినప్పుడు బహుజన కులాల్లోని యువకులతో ఒక దండును ఏర్పాటు చేసుకొని భూస్వాముల గడీలను కొల్లగొట్టి, వేల మంది ప్రజలకు అన్నదానాలు చేశాడని అన్నారు. వేల మందికి పెళ్లిళ్లు చేశాడని, ఆనాటి నిస్తేజ సమాజంలో ఒక చైతన్యాన్ని తీసుకువచ్చాడని అన్నారు. ఆ చైతన్యం తెలంగాణ సమాజం మొత్తానికి ప్రసరించిందని, ఆ గ్రామ భూస్వాములు కుట్రలతో సాయన్నను పట్టుకొని చంపివేశారన్నారు. పండుగ సాయన్న భౌతికంగా ఈ భూమిపైన లేకపోయినా ఆయన ఇచ్చిన స్ఫూర్తి, త్యాగగుణం, ధైర్యం తెలంగాణ సమాజానికి మిగిలిందన్నారు. ఆయన స్ఫూర్తిని భవిష్యత్ తరాల వాళ్లకు తెలియజేసేందుకు గ్రామ గ్రామాన పండుగ సాయన్న విగ్రహాలను నెలకొల్పాలని తెనుగోళ్ల విద్యా వంతుల వేదిక ప్రకటించింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ సొసైటీ చైర్మన్ వాకిటి ఆంజనేయులు, ఫిషరీస్ సొసైటీ జిల్లా డైరెక్టర్ గొడుగు బాలచందర్,జిల్లా నాయకులు చింతకాయల మహేష్, గూళ్ళ చెన్నకేశవ్, ఎర్రమోని శివ ,యానమోని తిరుపతయ్య, ఈర్ల శోభన్, పసుపుల లక్ష్మయ్య, కొండమోని రాజు, సహదేవుడు,గూళ్ల చెన్నయ్య, శంకర్, చెనమోని లక్ష్మణ్, పులిజాల సత్యం, కొండమోని సైదులు,కనుకు శివ,పవన్, కురుమయ్య పాల్గొన్నారు.

నేడు రుణమాఫీ సంబురాలు

నవతెలంగాణ - గండీడ్

మండల పరిధిలోని పెద్దవార్వాల్ రైతు వేదికలో గురువారం రుణమాఫీ సంబురాలు నిర్వహిస్తున్నట్లు పెద్దవార్వాల్ క్లస్టర్ ఏఈఓ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్లస్టర్ పరిధిలోని రైతులు అధిక సంఖ్యలో మధ్యాహ్నం 3 గంటలకు రైతువేదిక వద్ద సంబరాల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రుణం తీరేనా..మాఫీ వర్తించేనా..?

- రేషన్‌కార్డు, ఐటీ పేరుతో కొర్రీలు
- రేషన్‌కార్డు, ఆదార్ లింక్ లేని రైతుల మాటేమిటి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల లోపు రుణం కలిగి ఉన్న రైతుల ఖాతాలో లక్ష రూపాయలు పడనున్నాయి. అయితే ఈ పథకం నిబంధనలలో తెల్ల రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలని చెప్పడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డు లేకున్నా... ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారికి ఐటీ చెల్లిస్తున్న వారికి రుణమాఫీ వర్తించదని అనడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లతరబడి రేషన్ కార్డు కోసం అధికా రుల చుట్టూ తిరిగినా.... కార్డు రాలేదు. లేని కార్డును ప్రమా ణికం చేయడం వల్ల జిల్లాలో నిజమైన లబ్ధిదారులకు పథకం వర్తించకుండా పోతుందని రైతు సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొండలు, గుట్టలు, ఫామ్‌హౌజులు, సెజ్, రియల్ భూములకు రుణమాఫీ పథకం వర్తించదని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించంది. అనర్హులకు ఇవ్వాలని ఎవ్వరూ.. కోరడం లేదు. అయితే రేషన్ కార్డులు లేవన్న కారణం చూపి వేలాది మంది రైతులకు మొండిచేయి చూపే విధానాలను రైతులు వ్యతిరే కిస్తున్నారు. రేషన్ కార్డు లేని వారు ఉమ్మడి జిల్లాలో లక్ష కుటుంభాలకు పైగానే ఉన్నారు. పదేళ్లుగా కుటుంభాల నుంచి వేరుబడిన వారికి రేషన్ కార్డులు జారీ చేయలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులు కావాలని పదేళ్లుగా లబ్ధిదారులు అధికారుల చుట్టు తిరిగినా కార్డులను జారీ చేయలేదు.కుటుంబాలు విడిపోయి భూములను తమ పేరుమీద మార్చుకుని బ్యాంకుల నుంచి పంట రుణం తీసుకున్నారు. కుటుంబం నుంచి వేరుబడిన వారికి రేషన్‌కార్డులు ఇవ్వలేదు. దీంతో పంట రుణం తీసుకున్న వారికి రుణమాఫి వర్తించడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ఇంటి నిర్మాణం కోసం వెళ్లినా బ్యాంకులు ఫైనాన్స్ సంస్థలు ఐటీ చెల్లింపులు ఉన్నాయా అని అడుగుతున్నారు. ఐటీ చెల్లింపులు లేకపోయినా.. కొంత డబ్బులు చెల్లించి ఐటీ రిటర్న్ దాఖలు చేస్తున్నారు. ఇటువంటి వారికి సైతం రుణమాఫీ వర్తించకపోతే పేద చిన్న కారు రైతులు తీవ్రంగా నష్టపోతారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 1,23,102 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరు రూ. 735.82 కోట్లు వివిధ బ్యాంకుల నుంచి అప్పుగా తీసుకున్నారు. గద్వాల జిల్లాలో 95,199 మంది రైతులు రూ.367.62 కోట్లు రుణం తీసుకున్నారు. నారాయణపేట జిల్లాలో 94359 మంది రైతులు రూ. 357.62 కోట్లు రుణాలు తీసుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 1,47,500 మంది రైతులు రూ. 935.40 కోట్లు అప్పు తీసుకున్నారు. వనపర్తి జిల్లాలో రైతులు 88,948 మంది రూ. 340.26 కోట్లు అప్పు తీసుకున్నారు. ప్రధాన మంత్రి కిసాన్ పథకం కింద మహబూబ్‌నగర్ జిల్లాలో 1,76,474 మంది రైతులు 61,550 మంది రైతులకు ప్రధాన మంత్రి కిసాన్ పథకం వర్తిస్తోంది. గద్వాల జిల్లాలో 2,58,901 మంది రైతులలో 44,038 మంది రైతులకు నారాయణపేట జిల్లాలో 1,38,267 మంది రైతులలో 42480 మంది రైతులకు నాగర్‌కర్నూల్ జిల్లాలో 126549 మంది రైతులకు 89276 మంది రైతులకు వనపర్తి జిల్లాలో 130894 మంది రైతులకు 49829 మందికి ప్రధానమంత్రి కిసాన్ పథకం వర్తిస్తోంది.

అర్హత కల్గిన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తించాలి..

జిల్లాలో అప్పు తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫి వర్తించేలా చర్యలు తీసుకోవాలి. రేషన్ కార్డు కోసం 10 ఏళ్ల నుంచి కార్యాలయాల చుట్టు తిరుగుతున్నా కార్డులు ఇవ్వలేదు.ప్రభుత్వమే కార్డులు ఇవ్వకుండా అదే కార్డును రుణమాఫికి ప్రమాణికం చేయడం సరికాదు. బ్యాంకుల్లో ఉన్న అప్పు ప్రతి రైతుకు రెండు లక్షలు మాఫి చేయాల్సిందే.

- ఎ, రాములు , సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్ .

డబుల్ రోడ్డు మంజూరు కావడంతో..
ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

- పనులు ప్రారంభించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



నవ తెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల కేంద్రం జాతీయ రహదారి నుంచి జడ్చర్ల మండలం గంగాపూర్ కల్వకుర్తి రోడ్డు వరకు రూ.56 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చిత్రపటానికి బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే కాకముందు రోడ్డు సమస్యలు తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పాదయాత్ర చేసి గెలిచిన ఆరు నెలల లోపలనే రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ అభివృద్ధికి సహకరించాలని, గ్రామాలలో గిరిజన తండాలలో రోడ్లన్నీ నూటికి నూరుశాతం వేయడానికి ఎమ్మెల్యే కృషి చేస్తారని అన్నారు. అభివృద్ధికి సహకరించాలని కోరారు. జిల్లా ఓబీసీ సేల్ చైర్మన్ తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడిగుంట శంకర్ నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పై బీఆర్ఎస్ నాయకులు లేనిపోని అబండాలు వేస్తున్నారని, అటువంటి అబండాలను మార్చుకోవాలని వాంన్నారు. సొమ్మొకడిది.. సోకొకడిది అనడం విడ్డూరమని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయని పనులన్నీ తమ ప్రభుత్వం ఆరు నెలల లోపలనే చేసి చూపిస్తుందని అన్నారు. అవసరమున్న చోట సబ్‌స్టేషన్ లో కోసం ప్రతి పాదనలు వచ్చాయని , అవి త్వరలో పూర్తి చేస్తారని అన్నారు. బాలానగర్ మండలంలో మండలానికి రావాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు రాజపూర్ మండలానికి వెళ్లిపోయాయని బీఆర్ఎస్ నాయకులు ఏం చేస్తున్నారని అన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో 220 గిరిజన తండాలు ఉన్నాయని తండాలన్నిటికీ మెటల్ రోడ్లన్నీ మల్లు రవి ఎమ్మెల్యే ఉన్నప్పుడు అవి ఇప్పుడు అన్ని వీటిలో అయితే అవుతాయని అన్నారు. ఈ సమావేశంలో వెంకట్ నాయక్, బాలానగర్ మండల ఓబీసీసీఎల్ చైర్మన్ యాదయ్య, సోమ్లా నాయక్, బిల్లా నాయక్, పెద్దరేవెల్లి యాదయ్య గౌడ్, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పోతిరెడ్డిపల్లిలో వన మహోత్సవం

- మొక్కలు నాటిన ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తిమ్మాజిపేట మండలం వన మహోత్సవం సందర్భంగా మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ లో భాగంగా పీ . రవి రాజు వ్యవసాయ క్షేత్రంలో నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డా. కూచుళ్ల రాజేష్ రెడ్డి ఆయిల్ పామ్ మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట ఒకసారి నాటుకుంటే నాలుగో సంవత్సరం నుంచి 30 సంవత్సరాల వరకు రైతుకు స్థిరమైన ఆదాయం వస్తుందని, చీడ, పీడల బెడద తక్కువగా ఉంటుందన్నారు. అకాల వర్షాలు వడగండ్లు ఈ పం టపై ఎలాంటి ప్రభావం చూపదని పేర్కొన్నారు. అంతర పంటలతో రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని అన్నారు. ఆయిల్ పామ్ చట్టం 1993 ప్రకారం ఈ పంటను ఎలాంటి మధ్యవర్తులు లేకుండా ప్రభుత్వం నిర్ణ యించిన ధర ప్రకారము ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఈ పంట టన్ను ధర కూడా ప్రతినెల ప్రభుత్వమే నిర్ణయించడం జరుగుతుందని అన్నారు. ఈ పంట ఒక మొక్క పూర్తి ధర 193 రూపాయలు కానీ ప్రభుత్వం కేవలం రూ.20 రూపాయలకే రైతులకు సబ్సిడీ రూపంలో అందిస్తుందన్నారు. డ్రిప్పు కూడా రైతుకు ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద సబ్సిడీ, సన్న చిన్న కారు రైతులకు 90శాతం సబ్సిడీ , అదేవిధంగా ఐదు ఎకరాల పైబడిన రైతులకు 80 శాతం సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ విధంగా డ్రిప్పు, మొక్కలు నాలుగు సంవత్సరాల పంట నిర్వహణకై ఒక ఎకరానికి ప్రభుత్వం నుంచి రూ. 50 వేల 198 రూపాయలు సబ్సిడీ రూపంలో అందించడం జరుగుతుందన్నారు. ఈ ఆయిల్ పామ్ తోటల ప్రోత్సాహకం అంతర పంటల సాగుకు రూ.2,100, ఆయిల్ పామ్ తోట యాజమాన్యం కోసం రూ.2,100 మొత్తం కలిపి రూ.4,200 ఒక ఎకరానికి చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమ చేయటం జరుగుతుందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇప్పటివరకు 1508 రైతులకు గాను 5813 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేసినట్లు వివరించారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యం 2800 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుకై సన్నాహాలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 612 ఎకరాలలో సాగును చేపట్టడం జరిగిందని, ఆసక్తిగల రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట వైపు మొగ్గుచూపాలని కోరారు. నాగర్ కర్నూలు ఉద్యన అధికారి చంద్ర శేఖర్, కొల్లాపూర్ ఉద్యాన అధికారి డా.కె లక్ష్మణ్, ఉద్యాన అధికారి కల్వకుర్తి ఇమ్రాన, ప్రీ యూనిక్ ఏరియా మేనేజర్ రాకేశ్, క్లస్టర్ అధికారుల, తిమ్మజీపేట్ మండల అధ్యక్షులు వెంకట్ రాంరెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు



నవతెలంగాణ - బాలానగర్

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలైన ఘటన బాలానగర్ మండలంలోని పెద్ద ఈపల్లి శివారులోని జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. బాలానగర్ నుంచి జడ్చర్ల వైపు వెళుతున్న ఆటోను హైదరాబాదు నుంచి కర్నూలు వెళుతున్న కారు సర్ఫ్ ఎక్సెల్ కంపెనీ వద్దవెనికి భాగం నుంచి కారు ఢీకొట్టింది. దీంతో రూప్సింగ్ తండాకు చెందిన ప్రయాణికులు ఆటో దిగుతుండగా వెనుక భాగం నుంచి కారు ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్ఐ తిరుపాలజీ తెలిపారు.

బహుజన వీరుల చరిత్రను భవిష్యత్ తరాలకు చెబుదాం

- మన్యంకొండలో 25 ఫీట్ల పండుగసాయన్న విగ్రహం ఏర్పాటు చేస్తాం
- ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రోజు రోజుకు మరిచిపోతున్న మన పూర్వీకుల పౌర్జన వీరుల చరిత్రను భవిష్యత్ తరాలకు అందరం కలిసి చెప్పుదామని మహబూబ్ నగర్ శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ చౌరస్తా వద్ద పండుగ సాయన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి , రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబ్బెదుల్ల కొత్వాల్ తో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఈ రాష్ట్రంలో గత ప్రభుత్వం బహుజనుల చరిత్రను ప్రజలకు తెలియజేయడంలో విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఈ ప్రాంతంలో ఎంతో పేరు ప్రతిష్టలు గాంచిన బహుజన వీరుడు పండుగ సాయన్న పై తెలంగాణ గీతంలో చేర్చడం ఒక గొప్ప విజయంగా ఆయన అభివర్ణించారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ ఉన్నత వర్గాలపై యుద్ధం చేసి వీరమరణం పొందిన గొప్ప నేత పండుగ సాయన్న అని గుర్తు చేశారు. పండుగ సాయన్న లాంటి స్ఫూర్తి తోటే గత ప్రభుత్వ నిర్బంధ అరాచక పాలనకు చిమర గీతం పాడమని తెలిపారు. మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని మన్యంకొండ దేవస్థానం దగ్గర 25 ఫీట్ల పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటు చేసి స్మృతి వనం నిర్మిస్తామన్నారు. అన్ని కులాలు అన్ని వర్గాల వారు కలిసిమెలిసి ఎప్పటికీ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సీనియర్ నాయకులు ఎస్ పీ వెంకటేష్,సంజీవ్ ముదిరాజ్, మాజీ మంత్రి పీ.చంద్రశేఖర్ , మారే పల్లి సురేందర్ రెడ్డి, సత్తూర్ చంద్ర కుమార్ గౌడ్, పెద్ద విజయ్ కుమార్, లక్ష్మణ్ యాదవ్,పండుగ సాయన్న సేవా సమితి అధ్యక్షులు కృష్ణ మైత్రి యాదయ్య , మురళి పాల్గొన్నారు.

పండుగ సాయన్న విగ్రహావిష్కరణ..

నవ తెలంగాణ - హన్వాడ

హన్వాడ కేంద్రంలో విగ్రహ కమిటి అధ్యక్షులు పల్లెమన్ యాదయ్య అధ్యక్షతన బుధవారం బహుజన వీరుడు పండుగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్య రాలు డీకే అరుణ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరి, కాంగ్రెస్ నాయకులు నీలా మధు , మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ , ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడారు. పండుగ సాయన్న పేదల ఆకలి తీర్చే గొప్ప మహనీయుడని అన్నారు. పేదల నోటి కాడ అన్నమై బీదలకు సహాయం చేసే ధైర్యవంతుడై ఉన్నవారి నుంచి లేనివారికి పెట్టిన మహాయోధుడని అన్నారు.ఆయన పాలమూరు జిల్లాలో పుట్టడం అదృష్టం అని అన్నారు. పండుగ సాయన్న ఆశయా లను కొనసాగించేందుకు ప్రతి ముదిరాజ్ బిడ్డ ముందుకెళ్లాలన్నారు. ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి రాజ్యాధికారాన్ని సా ధించే దిశలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , కాంగ్రెస్ నాయకులు ఎస్పీ వెంకటేష్, సంజీవ్ ముదిరాజ్ , మాజీ ఎంపీపీ బాలరాజ్ , మండల నాయకులు వెంకటయ్య , సింగిల్ విండో చైర్మన్ వెంకటయ్య , మత్స్య పారిశ్రామిక సంఘం మాజీ అధ్యక్షులు బెస్త యాదయ్య , మత్స్య పారిశ్రమిక సంఘం అధ్యక్షులు వెంకట్రాములు , ఎర్ర ఆంజనేయులు , కేశవులుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం..



బాలానగర్ : కులమతాలకు అతీతంగా మొహర్రం పండుగ గత తొమ్మిది రోజులుగా భక్తిశ్రద్ధలతో అలయ్ ఆడుతూ.. పాటలు పాడుతూ బుధవారం వాడవాడలలో తిరుగుతూ కుల మతాల కతీతంగా మొహర్రం పండుగను జరుపుకున్నారు. సాయంత్రం చెరువుకు వెళ్లి స్నానం అనంతరం పెట్టెలలో భద్రపరిచారు. అన్ని గ్రామాలలో పీర్ల పండుగను హిందూ, ముస్లింలు జరుపుకున్నారు.

నేడు రైతు వేదికలో రుణమాఫీ సంబురాలు

నవతెలంగాణ - రాజాపూర్

నేటి నుంచి లక్ష లోపు రుణాలు మాఫీ ప్రారంభం కానుండడంతో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్య మంత్రిచే నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభం లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారని ఏఓ నరేందర్ తెలిపా రు. రైతు వేదిక ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం) ద్వారా వీక్షించాలని సూచించారు. రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందని, రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్ధిదారులతో సంబురాలు జరుపుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ప్రజాప్రతినిధులు, అభ్యుదయ రైతులు, బ్యాంకు ప్రతినిధులు సంబురాల్లో పాల్గొంటారని, రైతులు హాజరుకావాలని కోరారు.

ఘనంగా పండుగ సాయన్న జయంతి



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో బుధవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా గాంధీచౌక్ లో పండుగ సాయన్న చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడు తూ పేద ప్రజలకు ఎంతగానో సేవ చేసిన వ్యక్తి పాలమూరు ముద్దుబిడ్డ పండుగ సాయన్న అని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశ్విన్‌కుమార్, పిట్టల నాగరాజు, వాకిటి రాజు, గోవర్ధన్, బుచన్న రవి, పర్శరాం, లక్ష్మన్, గద్వాల్ శ్రీను, మాజీవార్డు సభ్యులు శ్రీను, దేవరపల్లి అంజి, మేస్త్రి వెంకటన్న, విష్ణు, శ్రీను, వాకిటి పర్శరం, నాగరాజు, మొబైల్ బాలు, చిన్న నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత లిఫ్ట్ నుంచి సాగునీరు విడుదల



నవతెలంగాణ - అమరచింత

అమరచింత ఎత్తిపోతల పథకం ద్వారా బుధవారం లిఫ్ట్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేస్తున్న వరి పంటలకు నీరు విడుదల చేసినట్లు తెలిపారు. రైతులంతా సాగునీటిని సక్రమంగా విని యోగించుకొని పంటలను పండించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లిఫ్ట్ కమిటీ సభ్యులు చిన్నారెడ్డి, అబ్రహం, లిఫ్ట్ అకౌంటెంట్ తిరుమల ప్రకాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్వరలో హత్య కేసును చేదిస్తాం

- మల్టీ జోన్ ఐజీ సత్యనారాయణ



విలేకరులతో మాట్లాడుతున్న ఐజీ సత్యనారాయణ

నవతెలంగాణ -చిన్నంబావి

బొడ్డు శ్రీధర్‌రెడ్డి హత్య కేసును త్వరలో చేదించి నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షిస్తామని మల్టీ జోన్ ఐజీ సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఆయన డీఐజీ, ఎస్పీ,సీఐతో కలిసి మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామాన్ని అయన సందర్శించారు. ఈ సందర్భంగా మే నెలలో జరిగిన శ్రీధర్‌రెడ్డి హత్యా సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ మంత్రుల సమక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఘటనలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోమని ఆదేశించారన్నారు. అందులో భాగంగా లక్ష్మీపల్లి గ్రామాన్ని సందర్శించామన్నారు. బొడ్డు శ్రీధర్‌రెడ్డి హత్య కేసును అనేక కోణాల్లో దర్యాప్తు చేపడుతున్నామున్నారు. ఈ కేసుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని స్పెషల్ టీంను ఏర్పాటు చేసి త్వరలోనే నిందితులను పట్టు కుంటామని తెలిపారు. ఈ కేసు విషయంలో ఇన్వెస్టిగేషన్ పూర్తి అయ్యే వరకు రాజకీయ నాయకులు సమయనం పాటించాలన్నారు.

వ్యాపార సముదాయాలతో పట్టణాభివృద్ధి

- ఎమ్మెల్యే మేఘారెడ్డి
- చందన బ్రదర్స్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం



షాపింగ్ మాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వ్యాపార సముదాయాల ఏర్పాటుతో పట్టణాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన చందన బ్రదర్స్ షాపింగ్ కాంప్లెక్స్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి వ్యాపార సముదాయాలు అలంకారప్రాయమని అన్నారు. మొదటి నుంచి వనపర్తి బంగారు వ్యాపారానికి ఎంతో ప్రాముఖ్యత గాంచిందని ఇలాంటి పట్టణంలో ఏండ్ల తరబడి వ్యాపారం చేసే స్వర్ణకారులకు ఇబ్బందులు లేకుండా సమన్వయంతో వ్యాపారాన్ని కొనసాగించాలని ఆయన చందనా బ్రదర్స్ యాజమాన్యానికి సూచించారు. వ్యాపార సముదాయంలో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జ్యువెలరీని ప్రారంభించిన సినీనటి వైష్ణవి చైతన్య



జ్యువెలరీని ప్రారంభిస్తున్న సినీనటి వైష్ణవి చైతన్య

చందన బ్రదర్స్ షాపింగ్ మాల్‌లోని జ్యువెలరీ షాప్‌ను సినీనటి వైష్ణవి చైతన్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమెను చూసేందుకు జనం ఎగబడ్డారు.

నేడు గ్రూప్స్ స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఎస్‌పీయూ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల ఆవరణలో గ్రూప్స్ స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ట్రస్ట్ చైర్‌పర్సన్ పద్మారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిరాశిపల్లె గొల్ల సాయమ్మ తృతీయ వర్ధంతిని పురస్కరించుకొని ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రూప్ 2,3 పరీక్షలు రాసే అభ్యర్థులు 2000 మందికి స్టడీ మెటీరియల్ పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. జంగిడి పురంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల ఆవరణలో ఉదయం 10:30 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్యఅతిథిగా హాజరై స్టడీమెటీరియల్ పంపిణీ చేస్తారని అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకొని మెటీరియల్ పొందాలని పేర్కొన్నారు.

నేటి నుంచి రైతు ఖాతాలోకి రుణమాఫీ డబ్బులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

రైతు రుణమాఫీ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం గురువారం నుంచి రైతుల ఖాతాలో జమచేయాలని నిర్ణయించడం హర్షణీయమని మలిదశ ఉద్యమకారుడు, కాంగ్రెస్ నాయకుడు మండల దేవన్న నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటగా రూ.లక్ష వరకు రుణమాఫీ పూర్తి చేయనున్నారని లక్షకుపైగా ఉన్న రుణమాఫీని ఆగస్టు 15 వరకు పూర్తి చేస్తారని ఆయన అన్నారు. గత ప్రభుత్వం 31 లక్షల రైతుల రుణమాఫీకి ఎగనామం పెట్టారన్నారు. గత ఎన్నికల్లో 2018లో అధికారంలోకి వస్తే లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తానని అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాదికి 25 వేల చొప్పున నాలుగు సంవత్సరాలల మొత్తం లక్ష రూపాయల రుణమాఫీ రుణమాఫీ చేస్తానని కేసీఆర్ ప్రకటించడం వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇదిగో అప్పుడు వస్తుంది ఇదిగో ఇప్పుడు వస్తుంది అని బీఆర్ ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో రైతులు నానా కష్టాలు పడ్డారని ఆయన అన్నారు. బ్యాంకర్లు రైతులను నానా ఇబ్బందులు పెట్టారని వారి ఖాతాలో ఉన్న డబ్బులను వడ్డీ కింద జమ చేసుకున్నారని ఆయన అన్నారు. గతంలో జులై నెలలో బ్యాంకర్లు 20 లక్షల మంది రైతులను డిఫాల్ట్ జాబితా చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందని ఇప్పుడు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన అన్నారు.

ఘనంగా మొహరం వేడుకలు

- భక్తి శ్రద్ధలతో పెద్ద పీర్ల సవారీ
- పీర్లను దర్శించుకున్న ఎమ్మెల్యేలు శ్రీహరి, మేఘారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం
- అగ్నిగుండం వద్ద యువకులు, చిన్నారుల ఆటాపాట , మహిళల బొడెమ్మలు

నవతెలంగాణ-అమరచింత

అమరచింత పట్టణంలోని పెద్దపీర్ల సవారీ మంగళవారం అర్ధరాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్లచావిడి వద్ద ఏర్పాటు చేసిన అగ్నిగుండం (అలాయి) వద్ద యువకులు ఆటా పాట, మహిళలు బొడ్డెమ్మలు వేస్తూ అలాయ్ బలాయ్ ఆడుతూ మొహరం వేడుకలను జరుపుకొన్నారు. బుధవారం వేకువ జామున పట్టణంలో ప్రతిష్ఠించిన హస్సన్, హుస్సేన్ పీర్లను ప్రధాన రహదారి వెంట ఊరేగించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద పీర్లకు దివిటీలు పట్టి దట్టీలు కప్పి మొక్కుబడులు చెల్లించుకున్నారు. పెద్దపీర్ల రాత్రి సవారీని పురస్క రించుకొని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంగళవారం రాత్రి పీర్లను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ కల్లుగీత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్‌లతో కలిసి ఊరేగింపుగా వచ్చి ఇమామే హుస్సేన్, హసన్ పీర్లకు చాదర్లు, పూలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మొహరం పండుగ శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ కులమతాలకతీతంగా ఐక్యమత్యంతో ప్రజలందరూ జరుపుకొనే పండుగ మొహరం అని అన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి బుధవారం పెద్ద పీర్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పీర్లకు దట్టీలు, పూలదండలు సమర్పించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికీ మొహర్రం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మంగమ్మ, కౌన్సిలర్ రాజకుమార్, రామకృష్ణ, కోఆప్షన్ సభ్యులు శానవాజ్, షాహిద్ బేగం, రియాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్.ఏ.రాజు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ముదిరాజ్ రమేష్, ఆత్మకూరు మండల అధ్యక్షుడు రవి కుమార్ యాదవ్, నాయకులు షంషేర్, సలాం, నిస్సార్, పురుషోత్తం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత మున్సిపాలిటీలోని వివిధ చావిడిల్లో ప్రతిష్ఠించిన పీర్లకు సాయంత్రం ముజావర్లు ప్రత్యేక ప్రార్థన లు చేసి ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. పెద్ద పీర్ల మసీదు నుంచి సాయంత్రం 4గంటల నుంచి 7 గంటల వరకు ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపలో యువకులు, మహిళలు కోలాటలు, బొడ్డెమ్మలు వేస్తూ ఉత్సాహంగా కదిలారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పీర్లను దర్శించుకొని మొక్కుబడులు సమర్పించుకున్నారు. పీర్ల సవారీ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



పెద్ద పీర్లను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

వీపనగండ్లలో..

వీపనగండ్ల: మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి, గోపల్‌దిన్నె, కల్వరాల, పుల్గర్‌చ"ర్ల, సంగినేనిపల్లి, తూ ముకుంట తదితర గ్రామాల్లో బుధవారం మొహరం పండగను కులమతాలకతీతంగా ఘనంగా జరపుకొన్నారు. ఈ సందర్భంగా పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు చేసి గ్రామాల్లో ఊరేగించి బావిలో నిమజ్జనం చేశారు.



అమరచింతలో పీర్ల ఊరేగింపులో పాల్గొన్న జనం

మదనాపురం మండలంలో..

మదనాపురం: మండలం లోని దుప్పల్లి, తిర్మలాయ పల్లె, కర్వేన, గోపన్‌పేట తదితర గ్రామాల్లో మొహరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి పీర్ల చావడీల వద్ద యువకులు, మహిళలు అలాయ్ బలాయ్ ఆడగా మరికొం దరు అగ్నిగుండంలో నడిచారు. బుధవారం పీర్లకు మొక్కులు చెల్లిచుకొని గ్రామంలో ఊరేగిస్తూ నిమజ్జనానికి తరలించారు.



దట్టీ సమర్పిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఆత్మకూరులో..

ఆత్మకూరు: పట్టణంలో మతాలకతీతంగా ప్రజలు మొహరం పండుగను ఘనంగా జరుపుకొన్నారు. వినాయకనగర్‌లో నెలకొల్పిన హసన్, హుస్సేన్, ఇమామ్ పీర్లను బుధవారం సాయంత్రం పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగించారు. సందర్భంగా కులమతాలకతీతంగా భక్తులు పీర్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శివాజీ నగర్ లోని రాజావారి బావి వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజనం చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక నగర్ యూత్ కమిటీ సభ్యులు, ముజాఫిర్ సలీం భాషా తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిలో..

వనపర్తి రూరల్ : మొహరం పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం ఆయన వనపర్తి పట్టణంలోని పీర్ల గుట్ట వద్ద పీర్లను ఆయన దర్శించుకొని పత్యేక ప్రార్థనలు చేసి, దట్టీలు, పూలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకలు తదితరులు పాల్గొన్నారు.



పీర్ల వద్ద ప్రార్థనలు చేస్తున్న మాజీఎమ్మెల్యే చిట్టెం



వీపనగండ్లలో పీర్ల ఊరేగింపు



ఆత్మకూరులో..



మదనాపురంలో పీర్లను దర్శించుకుంటున్న గ్రామస్తులు

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా శ్రీనివాస్‌గౌడ్ ప్రమాణస్వీకారం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో బుధవారం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా బండారు శ్రీనివాస్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి హాజరయ్యారు. చైర్మన్ చాంబర్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, డైరెక్టర్లను సన్మానించి అభినందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు శ్రేయస్సే పరమావధిగా రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. గురువారం మధ్యాహ్నం వరకు లక్ష రూపాయల వరకు ఉన్న రుణాలు మాఫీ అవుతాయన్నారు. అన్నదాతల శ్రేయస్సు, అభివృద్ధే ధ్యేయంగా ప్రతి ఒక్కరం పని చేద్దామన్నారు. రైతు సమస్యల పరిష్కారం కోసం ప్రతిరోజు మూడు గంటలు సమయాన్ని కేటాయించి వారి సమస్యలను పరిష్కరించాలని, రైతు సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ప్రజాప్రతినిధులు అనుభవించే ప్రతి పదవి ప్రజలు పెట్టిన భిక్ష అని ఆయన గుర్తు చేశారు. గత పాలకులు, చిన్న చిన్న తుములు పెట్టి మేమే నీళ్లు తెచ్చామని చెప్పుకుంటే గత 70 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలనలో కట్టిన ప్రాజెక్టుల మాటేమిటి అని ఆయన ప్రశ్నించారు. రుణమాఫీ అమలు అవుతుందా అన్న కొందరి నాయకులకు గురువారం మధ్యాహ్నం లోగా సమాధానం దొరుకుతుందని ఆయన అన్నారు. ఆగస్టు 15వ తేదీ లోపు అందరూ రైతులకు రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుంటు మొదటి వారంలో లక్ష యాభై 2 వారంలో రెండు లక్షల వరకు రుణమాఫీ అవుతుందన్నారు. రైతులెవరు అధర్యపడవద్దని రుణం తీసుకున్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన పెద్ద పెద్ద కాలువలకు తూములు ఏర్పాటు చేసి మేమే నీళ్లు తీసుకొచ్చామని ప్రచారం చేసిన గత పాలకులకు 70 ఏళ్ల చరిత్రలో రైతు శ్రేయస్సు కోసం కట్టిన నాగార్జునసాగర్, కోయిల్ సాగర్, శ్రీశైలం ప్రాజెక్టు, సరళ సాగర్, జూరాల లాంటి ఎన్నో ప్రాజెక్టులు సమాధానం చెబుతాయని ఆయన అన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి కట్టిన ఒకే ఒక కాళేశ్వరం ప్రాజెక్టు కుప్ప కూలిన సంగతి అందరికి తెలిసిందేనని ఆయన అన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో సన్మానం

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన బండారు శ్రీనివాస్ గౌడ్ ను అఖిలపక్ష ఐక్య వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కౌన్సిలర్ బ్రహ్మచారి, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా, ప్రజా గాయకుడు రాజా రాంప్రకాష్ నాయకులు రంగాపూర్ రాజు, శివకుమార్, మాలపల్లి రామన్ గౌడ్ ,జగన్ రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు

ఎమ్మెల్యే జీఎంఆర్‌పై తప్పుడు ప్రచారం సరికాదు

- మాజీ ఎంపీపీ మహదేవన్ గౌడ్

నవతెలంగాణ- మదనాపురం

నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిపై బీఆర్‌ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం సరికాదని మాజీ ఎంపీపీ అక్కల మహదేవన్ గౌడ్, కురుమూర్తి ఆలయ పాలకమండలి మాజీ సభ్యుడు గోపాలకృష్ణ అన్నారు. బుధవారం మదనాపురం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏ సమయంలో నీరు వదిలారని ప్రశ్నించారు. కృష్ణానదీ, రామన్‌పాడులో నీళ్ల లేకుండా ఇబ్బంది పడుతున్న తరుణంలో వర్షాల కోసం, పై నుంచి వచ్చే వరద కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కృష్ణా నదికి వరద వచ్చిన వెంటనే రామన్‌పాడును నింపి సరళాసాగర్ నింపడం ఆనవాయితీగా ఉందన్నారు. దీన్ని మరిచి గతంలో ఏదో ఉద్దరించినట్టు మీడియాలో ప్రకటనలు చేయడం సరైనది కాదన్నారు. ఆరు నెలలు పూర్తి కాకముందే అధికారం లేక ప్రజల్లో ఏదో అపోహలు కల్పించేందుకు ఆరాట పడుతున్నారని, ఇలాంటివి నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. కార్యక్రమంలో నాయకులు కుర్వ నరసింహులు, రాములు గౌడ్,సాయి బాబా, శ్రీదర్ రెడ్డి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మహదేవన్ గౌడ్

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- ఆత్మకూర్ ఎస్సై నరేందర్



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసు సిబ్బంది

నవతెలంగాణ-ఆత్మకూరు

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరేందర్ అన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీ అకౌంట్‌కు సం బంధించి ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దన్నారు. వాట్సప్ గ్రూపుల్లో వచ్చే ఏపీకే ఫైల్స్‌ని మీ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవద్దన్నారు. మీకు లాటరీ తగిలిందని మీ అకౌంట్‌కు సంబంధించిన వివరాలు తెలపండి అని అంటే నమ్మొద్దన్నా రు. మీ ఆధార్ కార్డు, క్రెడిట్ కార్డు, మీ బ్యాంక్ అకౌంట్ క్లోజ్ చేస్తున్నామని అప్డేట్ చేసుకోవాలని ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంప్రదిస్తే వాటి వివరాలివ్వొదన్నారు. మీ పేరుపై పార్సిల్ వచ్చిందని ఎవరైనా మిమ్మల్ని ఫోన్‌లో సంప్ర దించినా లేదా డబ్బులు పంపమని బెదిరించినా ఎవరికి డబ్బులు పంపవద్దన్నారు. మీకు వాట్సాప్‌లో వీడియో కాల్ చేసి మేము సైబర్ క్రైమ్ పోలీసులమని మీరు సైబర్ క్రైమ్ చేశారు మీపై కేసు నమోదు చేస్తున్నామంటే నమ్మవద్దన్నారు. అపరిచిత వ్యక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రోషన్న, కానిస్టేబుల్స్ యుగంధర్, బాల రాజు, స్వర్ణలత , స్థానిక మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | జూలై 18, 2024 | www.navatelangana.com



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు న్యాయం చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు

నవతెలంగాణ -కల్వకుర్తి

మున్సిపాలిటీ పరిధిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డీప్ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ భవన్‌లో బుధవారం నిర్వహించిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దాదాపు 8 నెలల క్రితం జిల్లా కలెక్టర్ సమక్షంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసినప్పటికీ ఇప్పటికీ లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి లక్కీ డిప్ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాజకీయాలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించకపోతే ఏడేళ్ల క్రితం నిర్మించిన ఇండ్లు ఇప్పటికే శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. ఈ సమావేశంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల బాధితులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ టోర్నీలో వైష్ణవి అత్యుత్తమ ప్రదర్శన



నవతెలంగాణ-కందనూలు

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ సబ్ జూనియర్ అండర్-12 బాలికల టోర్నమెంటు జూలై 12, 13, 14 తేదీలలో కల్వకుర్తిలో స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించారు. నిజామాబాద్ జట్టుపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జట్టు కప్ గెలిచారు. స్థానిక సీఎస్ఆర్ పాఠశాలలో చదువుతున్న జీ.వైష్ణవి 9వ తరగతి నాగర్‌కర్నూల్ జిల్లా నుండి ఎంపికై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జట్టు తరఫున ఆడి అత్యుత్తమ ప్రదర్శన కనపరిచి ఉమ్మడి జిల్లా జట్టుకు కృషి చేసి విజయాన్ని అందించిన జీ.వైష్ణవిని నాగర్‌కర్నూల్ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.నరసింహారెడ్డి, సెక్రటరీ రామన్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు.

పేదింటి బిడ్డకు ప్రభుత్వ ఉద్యోగం

నవతెలంగాణ-బిజినేపల్లి



మండలంలోని మంగనూరు గ్రామానికి చెందిన కొండ విష్ణు తండ్రి పేరు నాగయ్యకు ఇటీవల విడుదల చేసిన జూనియర్ లెక్చరర్ ఫలితాలలో ప్రతిభను కనబరిచారు. ఇతను ఒకటి నుండి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఇంటర్ నాగర్‌కర్నూల్ ప్రభుత్వ కళాశాలలో, అదేవిధంగా డిగ్రీ కూడా ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసిస్తూ బీఈడీ విద్యను కూడా ప్రభుత్వ కళాశాలలో చదువుతూ నేడు ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక కావడాన్ని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇతని తల్లి గత సంవత్సరం అనారోగ్యంతో చనిపోయింది. ఉన్న తండ్రి పెరాలసిస్ వ్యాధితో మంచానికి పరిమితమైన సందర్భంలో తాను మొక్కవోని ధైర్యంతో చదివి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక య్యాడు. ఇతను బిజినేపల్లి ప్రభుత్వ గురుకుల కళాశాలలో తెలుగు అధ్యాపకునిగా నియామకం పత్రాన్ని తీసుకున్నారు. అదేవిధంగా గ్రూప్-1 ఫిలిమ్స్‌లో ఉత్తీర్ణత సాధించారు.

ఘనంగా ఏకాదశి, మొహర్రం





నవ తెలంగాణ-తాడూర్

మండల పరిధిలోని సిర్సవాడ, ఐతోల్, యాదిరెడ్డిపల్లి, ఇంద్రకల్, గుట్టలపల్లితో పాటు ఆయా గ్రామాలలో మొహర్రం, ఏకాదశి పండుగలు హిందూ, ముస్లింలు ఘనంగా నిర్వహించారు. హిందువుల తొలి పండుగ ఏకాదశి రోజున భక్తిశ్రద్ధలతో శివాలయంలో పూజలు నిర్వహించారు. అదేవిధంగా ముస్లింలు, హిందువులు కలిసి జరుపుకునే మొహర్రం పండుగను హిందూ, ముస్లింలు కలిసి సోదర భావంతో పురవీధుల గుండా పీర్లను తిప్పుతూ ఘనంగా నిర్వహించారు. మాలిదా, బొంగులు, పుట్నాలు, కుడకలు చదివిస్తూ తమ మొక్కలను తీర్చుకున్నారు. గ్రామాల ప్రజలు పూజారులు ముస్లిం మత పెద్దలుపాల్గొన్నారు.

ప్రథమ చికిత్స కేంద్రం, మెడికల్ స్టోర్ ప్రారంభం



పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని వనపర్తి బస్టాప్ దగ్గర కొత్తగా ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రం, విమల మెడికల్ స్టోరును మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన ప్రాథమిక చికిత్స అందించడంలో ఆర్ఎంపీలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రాథమిక చికిత్స చేసే ఆర్ఎంపీ డాక్టర్లు స్తోమతకు మించి చికిత్స చేయరాదని ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు. అలాగే మెడికల్ స్టోర్‌లో నాసిరకం మందులు వాడ రాదన్నారు. కార్యక్రమంలో వెన్నచర్ల గ్రామ మాజీ సర్పంచ్ డి.రాధ, సింగల్ విండో డైరెక్టర్ బాలస్వామి, పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీటీసీ దండు నర్సింహా, మాజీ సర్పంచ్‌లు వి.సత్యం, పగడాల చిన్నయ్య, వెన్నచర్ల గ్రామ మాజీ ఎంపీటీసీ డి.రవికుమార్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగపూర్ విష్ణు, డాక్టర్ కురుమూర్తి, ఉప సర్పంచ్‌లు భీరం భాస్కర్ రెడ్డి, మల్లయ్య, వి.శ్రీనివాస్, జీ.మల్లేష్, ఎండీ.షఫీ డాక్టర్, దండు బాలా మల్లయ్య, జీ.సుధాకర్,వి. బాలింగచారి, జంగం నాగరాజు, బైరాముడు, వి.తిరుపతయ్య వార్డ్ మెంబెర్, వి.రాంప్రసాద్, కె.రాముడు, ఎం.శంకర్, నారాయణ గౌడ్, డి.కిషన్, బైని బాబు, బైని రవి, ఓర్సు చిన్న సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై జగన్‌కు ఎస్పీ ప్రశంస



నాగర్‌కర్నూల్ రూరల్ : హైదరాబాద్ పోలీసుల గాలింపులో తప్పించుకొని తిరుగు తున్న కరుడుగట్టిన దొంగ బళ్లారి అజయ్, నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండల ఎస్ఐ జగన్ మోహన్ చేత పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళితే, లింగాల పట్టణానికి చెందిన మాకం చిన్న రాములు ఇంట్లో జూలై 10న రాత్రి దొంగతనం జరిగింది. చిన్న రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లింగాల పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జగన్‌మోహన్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. దొంగతనం జరిగిన రాత్రి 12గంటల సమయంలో అనుమానస్పదంగా రోడ్డుపై తిరుగుతున్న నేరస్తుల ఛాయలు సీసీ కెమెరాలలో రికార్డ్ అయిన వాటి ఆధారంగా పోలీసులు పాత నేరస్తుల గురించి విచారణ చేపడుతుండగా కొత్త వ్యక్తుల అనుమానాస్పద ఛాయాలను గుర్తించారు. ఆ వ్యక్తులను పోలీసులు స్టేషన్‌కు తీసుకొచ్చి ఎస్సై ఆధ్వర్యంలో విచారణ చేపట్టగా వారు చేసిన నేరాన్ని ఒప్పుకున్నారు. దొంగిలించిన నిందితులలో మొదటివాడు బళ్లారి అజయ్, రెండోవాడు ధనుంజయ్, మూడో వాడు లింగస్వామి. వారు ఇంట్లో దొంగతనం చేసి ఆ సొమ్మును వారి గ్యాంగ్ లీడర్ అయిన బళ్లారి అజయ్‌కు ఇచ్చినట్లు ఒప్పుకున్నారు. బళ్లారి అజయ్‌ను విచారణ చేయగా, గతంలో తను ఏడు కేసుల్లో నేరస్తుడుగా ఉన్నట్లు తెలిసింది. చట్ట ప్రకారం చర్యలు తీసుకొను నిమిత్తం వారిని అచ్చంపేట మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. ఈ సందర్భంగా దొంగలను పట్టుకున్న లింగాల ఎస్సై జగన్‌మోహన్‌ను, నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ప్రశంసించారు.

కనుమరుగైన పరిశుభ్రత

- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండలంలోని మల్లేశ్వరం గ్రామంలో పరిశుభ్రతకు చోటు లేకుండా పోయింది. గ్రామంలో దాదాపు అన్ని వార్డుల్లో మురుగునీరు రోడ్లపై పారుతుంది. వర్షాకాలం రీత్యా ప్రజలు ఎన్నో రకాల సీజనల్ వ్యాధుల బారిన పడుతుంటే ప్రభుత్వ యంత్రాంగం మాత్రం గ్రామ అభివృద్ధిని పక్కన పెట్టిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పది సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను చేపట్టిన వాటి యొక్క పూర్తిస్థాయి ఫలితం మాత్రం గ్రామాల్లో ఏమాత్రం కనిపించడం లేదు. దీంతో అభివృద్ధి చెందుతున్న దేశంగా భారతదేశమని అనడం తప్ప పల్లెలో మాత్రం అభివృద్ధి మార్గదర్శకాలు కనబడుటలేదని పలువురు గ్రామస్తులు విమర్శిస్తున్నారు. గ్రామ, మండల అధికారులు తక్షణమే స్పందించి గ్రామంలో ఉన్న మురుగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. రాత్రి సమయంలో ఈ మురుగు వలన దోమల బెడద ఎక్కువైందని వాటి వలన ఎన్నో రకాల వ్యాధులకు గురవుతున్నామని వారన్నారు. అంతేకాకుండా గ్రామంలో తాగునీటికి ఇబ్బంది కలుగుతుందని తాగునీటి కోసం నానా అవస్థలు పడుతున్నామని దానికి శాశ్వత పరిష్కారం చూపించి గ్రామంలో ప్రతిరోజు నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు అంటున్నారు. గ్రామ సమస్యలపై అధికారులకు తెలియజేసిన ఏ



మత్రం పరిష్కారం లేదని, వీటికి వెంటనే పరిష్కారం చూపించాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.



ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపించాలి..



గ్రామంలో ఉన్నటువంటి మురుగునీటి సమస్యను ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణమే పరిష్కరించాలి. ఈ మురికినీటి ద్వారా దుర్వాసన వచ్చి చాలా మంది అనారోగ్యం పాలవుతున్నారు. వర్షాకాలం రీత్యా దోమల బెడద కూడా ఎక్కువైంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపించాలి.

- చిరంజీవి, మల్లేశ్వరం గ్రామం.

సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి..



గతంతో పోలిస్తే మల్లేశ్వర గ్రామంలో సమస్యలు రోజురోజుకు పెరిగిపో తున్నాయి. ఒకవైపు తాగునీటికి శాశ్వత పరిష్కారం లేక గ్రామస్తులు ఇబ్బంది పడుతుంటే మరో వైపు దానికి తోడుగా రోడ్లపై మురికినీరు పారి గ్రామాల్లో పారిశుధ్యం పూర్తిస్థాయిలో దెబ్బతింది. దీనికి పరిష్కారానికి గ్రామంలో సైడ్ కాలువ ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధికి అధికారులు స్పందించాలి.

- ఈశ్వర్ కుమారి నరసింహ, మాజీ ఎంపీటీసీ, మల్లేశ్వరం గ్రామం

రుణమాఫీ సంబరాల్లో రైతులు పాల్గొనాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-కందనూలు

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ మొదటి దశలో 1 లక్ష రూపాయల వరకు రైతుల ఖాతాలో జమకానున్న సందర్భంగా గురువారం జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 రైతు వేదికల్లో సాయంత్రం 4గంటలకు నిర్వహించే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్, రుణమాఫీ సంబరాల్లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. లక్ష రూపాయల వరకు రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వం చేయనున్న సందర్భంగా అర్హులైన 46,780 మంది రైతుల రుణఖాతాల్లో 1 లక్ష రూపాయల డబ్బులు నేటి నుండి రానున్న వారం రోజుల వ్యవధిలో జమ కానున్నాయని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికల్లో హాజరైన రైతులతో



హైదరాబాద్ డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సెక్రటేరియట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులతో మాట్లాడుతారని, జిల్లాలోని ప్రతి రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.

బిజినేపల్లి : మండలంలోని లక్ష రూపాయలు రుణమాఫీ గురువారం మధ్యాహ్నం 3గంటలకు ముఖ్యమంత్రి నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభం, లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారు. రైతు వేదిక పాలెం ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించొచ్చు. వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం) ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేస్తారు. రుణ మాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణ మాఫీ లబ్దిదారులతో సంబరాలు జరుపుకోనున్నారు. కార్యక్రమంలో అభ్యుదయ రైతులు, బ్యాంకు ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు సంబరాల్లో పాల్గొంటారు. కావున రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరుతున్నారు.

ఆయిల్ ఫామ్‌తో రైతులకు స్థిరమైన ఆదాయం

- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

రైతులు ఆయిల్ పామ్ పంట ఒకసారి నాటుకుంటే నాలుగు నుండి 30 ఏండ్ల వరకు రైతుకు స్థిరమైన ఆదాయం వస్తుందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలో వనమహోత్సవంలో భాగంగా మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్‌లో గ్రామానికి చెందిన రవిరాజు వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్యే ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటతో మంచి ఆదాయం వస్తుందని చీడ, పీడల బెడద తక్కువగా ఉంటుంన్నారు. అకాల వర్షాలు వడగండ్లు ఈ పంటపై ఎలాంటి ప్రభావం చూపదని అంతర పంటలతో రైతులు అదనపు ఆదాయాన్ని పొందుతారన్నారు. ఈ పంటను ఎలాంటి మధ్యవర్తులు లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఈ పంట టన్ను ధర కూడా ప్రతినెల ప్రభుత్వమే నిర్ణయిస్తుందన్నారు. ఈ పంట ఒక మొక్క పూర్తి ధర



193 రూపాయలు కానీ, ప్రభుత్వం కేవలం 20 రూపాయలకే రైతులకు సబ్సిడీ రూపంలో అందిస్తుందన్నారు. అలాగే డ్రిప్పు రైతుకు ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీ, సన్న చిన్న కారు రైతులకు 90శాతం సబ్సిడీ, అదేవిధంగా ఐదు ఎకరాల పైబడిన రైతులకు 80శాతం సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ విధంగా డ్రిప్పు, మొక్కలు, నాలుగు సంవత్సరాల పంట నిర్వహణకై ఒక ఎకరానికి ప్రభుత్వం నుండి రూ.50 వేల 198 సబ్సిడీ రూపంలో అందిస్తుందన్నారు. ఈ ఆయిల్ పామ్ తోటల ప్రోత్సాహకం అంతర పంటల సాగుకు రూ.2,100, ఆయిల్ పామ్ తోట యాజమాన్యం కోసం రూ.2,100 మొత్తం కలిపి రూ.4,200 ఒక ఎకరానికి చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట వైపు మొగ్గుచూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యన అధికారులు చంద్రశేఖర్, డా.కె.లక్ష్మణ్, ఇమ్రాన్, మండల వ్యవసాయ అధికారి కమల్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షులు వెంకట్ రాంరెడ్డి, నాయకులు మల్లయ్య గౌడ్, నాగ సాయిలు, మనోహర్, దామోదర్ రెడ్డి, ఒట్టేపు వెంకటయ్య, తదితరులు వున్నారు.

మొక్కల పెంపకం బాధ్యతగా స్వీకరించాలి : ఎమ్మెల్యే

స్వచ్ఛమైన గాలిని పీల్చుతూ సంపూర్ణ ఆరోగ్యంగా జీవించేందుకు ప్రతి ఒక్కరు పరిసరాలలో మొక్కలు నాటి హరితవనాలను పెంచాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని పోతిరెడ్డి పల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించిన వనమహోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి సమాజంలో హరితవనాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్ రామ్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్య గౌడ్ నాయకులు నాగసాయిలు రావుఫ్ భాస్కర్ రెడ్డి లక్ష్మయ్య మనోహర్ దామోదర్ రెడ్డి మట్టెపు వెంకటయ్య పాల్గొన్నారు.

ఘనంగా తొలి ఏకాదశి పర్వదినం

నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలలో బుధవారం తొలి ఏకాదశి పర్వదినాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచి పవిత్ర స్నానాల అనంతరం దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని హనుమాన్, శివాలయం, మార్కండేయ దేవాలయల ప్రాంగణంలో ఏకాదశి వ్రతాలు వైభవంగా నిర్వహించారు. తొలి ఏకాదశి సందర్భంగా శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వంగూరు : మండల కేంద్రంతో పాటు దిండి,



చింతపల్లి, రంగాపూర్, పోల్కంపల్లి, జాజాల, ఉల్పర గ్రామాలలో ఉన్న శివాలయాలు తొలి ఏకాదశి కావడంతో భక్తులతో శివాలయాలు కిక్కిరిసిపోయాయని వివిధ ఆలయాల చైర్మన్లు తెలిపారు. ఆలయాల్లో



వ్రతాలు, అభిషేకాలు మహిళలు ఉపవాసాలు ఉండి ప్రత్యేక పూజలు చేశారు. దిండి చింతపల్లిలో దాతల సహాయంతో 600 మందికి అన్నదాన చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భాగ్యలక్ష్మి శ్రీనివాస్, సింగిల్ విండో సీఈఓ విష్ణుమూర్తి, పాలకుర్తి ఎమ్మెల్యే తండ్రి తిరుపతిరెడ్డి, బత్తిని రాజేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ బత్తిని సరిత, ముత్యాల రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

నీతి నిజాయితీకి మారుపేరు మాజీ మంత్రి పుట్టపాగ మహేందర్‌నాథ్

- కర్ణాటక మాజీ డీజీపీ పుట్టపాగ రవీందర్‌నాథ్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

నీతి నిజాయితీకి, అభివృద్ధికి మారుపేరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పుట్టపాగ మహేందర్‌నాథ్ అని మాజీ కర్ణాటక డీజీపీ పుట్టపాగ రవీందర్‌నాథ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని జొన్నల బొగుడ బస్టాండ్ దగ్గర బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏల్లేని సుధాకర్ రావు ఏర్పాటు చేసిన



మాజీ మంత్రి మహేందర్‌నాథ్ విగ్రహ ఆవిష్కరణలో కర్ణాటక మాజీ డీజీపీ పుట్టపాగ రవీంద్రనాథ్ పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేందర్‌నాథ్ పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని జొన్నలబోగుడ గ్రామంలో దళిత కుటుంబంలో జన్మించారని, ఉన్నత చదువులు చదివి రాణించాడని, అలాగే రాజకీయాల్లో కూడా రాణించి ఉన్నత పదవులను చేపట్టి దళితులకు, బడుగు బలహీన వర్గాల వారికి నిస్వార్థంతో సేవలు చేసి అందరి మన్నన పొందారని ఆయన విగ్రహాన్ని తాను చేయించి ఆయన కుమారుని చేత ఆవిష్కరించడం నా పూర్వజన్మ సుకృతమన్నారు. కర్ణాటక మాజీ డిజిపి మాట్లాడుతూ మా నాన్న ఎప్పుడు దళితులు, బడుగు బలహీన వర్గాల వారి క్షేమాన్ని గురించి ఆలోచించే వారిని, వారు గౌరవంగా బ్రతకాలంటే దీనికి ప్రమాణం విజయాన్ని గ్రహించి ఆయన మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో పాఠశాలలను, కళాశాలలను ఏర్పాటు చేయించాలని, వాటిలో చదువుకొని ఎందరో ఉన్నత పదవులు చేపట్టి పది మందికి సహాయం చేస్తున్నారని ఆయన చూపిన మార్గంలో యువత నడిచి అందరికీ న్యాయం జరిగేలా కృషి చేయాలని యువతకు సూచించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మహేందర్‌నాథ్ శిష్యులు డాక్టర్ రాఘవులు, కాశన్న, నిరంజన్ రెడ్డి, నరసింహ, బాలకృష్ణ, కాశీం, రవికుమార్, బాలరాజ్, నరసింహులు, దారాసింగ్, పదిరప రమేష్ రెడ్డి, తిరుపాలు, శ్రీనివాసులు, సరస్వతి, సుధాకర్ పాల్గొన్నారు.



పాఠశాలల సమస్యల పరిష్కారానికి పెద్దపీట

- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



నవతెలంగాణ-కందనూలు

ప్రతి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే పెద్దపీటగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని నాగనూల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న ఆయనకు అధ్యాపకులు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేసి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా నూతన భవన నిర్మాణాలను చేపడుతామన్నారు. నియోజకవర్గంలోని పలు పాఠశాలలలో నూతన భవన నిర్మాణాలను ఏర్పాటు చేసేందుకు దాతల సహకారాన్ని కోరామని, వారు కూడా స్పందించారని త్వరలో పలు పాఠశాలల్లో భవన నిర్మాణాలను చేపడతామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి గురుకుల విద్యాలయంలో తాగునీరు, మూత్రశాలల సమస్య నెలకొందని వాటిని పరిష్కరించాలని కోరారు. వాటన్నింటిని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం

- పీర్ల వద్ద దట్టీలు సమర్పించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - తిమ్మాజిపేట

కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండుగలలో మొహర్రం ఒకటని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మొహర్రం వేడుకలలో ఆయన పాల్గొని హుస్సేన్, ఆలం పీర్ల మసీదు వద్ద దట్టీలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వ మతాలు ఒకటేనని కుల మతాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా తాను పని చేస్తానన్నారు. పేద ముస్లింలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు. ప్రభుత్వం నుండి పీర్ల మసీదులను సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. పీర్ల మసీదు నుండి రచ్చ కట్ట వద్ద ర్యాలీగా బయలుదేరి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు షేక్ ముబారక్, చిలుక వివేక్ రెడ్డి, మహమ్మద్ ఉస్మాన్, దేవాస్వామి, అబ్దుల్ రావుఫ్, దామోదర్ రెడ్డి, మనోహర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థులకు బట్టల పంపిణీ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పుట్టపాగ మహేందర్‌నాథ్ వర్ధంతిని ఆయన స్వగ్రామమైన జొన్నలబోడ గ్రామంలో ఆయన తనయుడు కర్ణాటక మాజీ డీజీపీ డాక్టర్ రవీంద్రనాథ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు దుస్తులు, మహానుభావుల జీవిత చరిత్ర పుస్తకాలను అందించారు. పాఠశాలకు అదనపు గదులు కావాలని పాఠశాల ఉపాధ్యాయులు కోరగా తన వంతు సహాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆయనను శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉన్నారు.



కృష్ణ మేస్త్రికి సీఐటీయూ నాయకులు పరామర్శ

నవతెలంగాణ - నారాయణపేట

దామరగిద్ద మండల కేంద్రంలో భవన నిర్మాణ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన మద్దెల్ బీడ్ గ్రామానికి చెందిన కృష్ణ మేస్త్రికు మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ మండల ద్వారా ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ బుధవారం ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సునంద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కృష్ణను పరామర్శించారు. పనిచేస్తున్న సమయంలో పట్టు జారి కిందపడిన కృష్ణ కుడికాలు తొడబాగంలో ఎముక విరిగిందని డాక్టర్లు తెలిపారు. తెలంగాణ భవనిర్మాణ కార్మిక సంక్షేమ శాఖ నుండి అందించే గుర్తింపు కార్డుతో సంబంధం లేకుండానే ఆదుకోవాలని కోరారు. కృష్ణను పరామర్శించిన వారిలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు తిమ్మప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరిలు ఉన్నారు.

ప్రతి చిన్నారికి అంగన్వాడీ సెంటర్‌లో చేర్పించాలి



నవ తెలంగాణ - ఊట్కూర్

అర్హులైన చిన్నారులకు ప్రతి ఒక్కరూ అంగన్వాడీ సెంటర్లలో చేర్పించాలని అంగన్వాడీ టీచర్ సావిత్రిబాయి అన్నారు. మండల పరిధిలోని ఎర్గట్‌పల్లి గ్రామంలో అమ్మ మాట-అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ సెంటర్‌లో ప్రభుత్వం కల్పించే సౌకర్యాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సావిత్రిబాయి, గ్రామస్తులు, అధికారులు, తల్లిదండ్రులు, అంగన్వాడీ సెంటర్ ఆయా పాల్గొన్నారు.

కాకర్ల భీమయ్యకు సన్మానం



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ఉట్కూర్ మసీదు దగ్గర కాకర్ల భీమయ్యకు మొహర్రం పీర్ల పండుగ సందర్భంగా బుధవారం మైనార్టీలు సన్మానం చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం మొహరం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నందుకు మైనారిటీ నాయకులు ఈ సన్మాన కార్యక్రమాన్ని చేశారు.

కాకర్ల భీమయ్య అప్పుడప్పుడు చేస్తున్న సేవలను గుర్తించి సన్మాన కార్యక్రమాన్ని చేపట్టి నట్టు మైనార్టీ సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ గౌడ్, న్యాయవాది అబ్దుస్ సలీం, పాన్ షాప్ అహ్మద్, యాసీన్, మైనార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవాలు



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని బహర్ పేట వీధిలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు బుధ, గురు వారాలలో జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.బుధవారం ఉదయం జల్దీ బిందె తో పురవీధుల గుండా ఊరేగింపుగా భాజా భజంత్రీలతో ఊరేగింపుగా బయలుదేరి అనంతరం స్వామివారికి అభిషేకం చేశారు.సాయంకాలం స్వామి వారి పల్లకి సేవ నిర్వహించారు. ఆలయం నుండి పట్టణ పురవీధుల గుండా పల్లకి సేవ బాజా భజంత్రీలతో భక్తులు భజనలు చేస్తూ పట్టణ పురవిదలకుండా బయలుదేరి అనంతరం స్వామి వారి ప్రతిమ తో ఆలయానికి చేరుకున్నారు. నేడు గురువారము రక్తపట్టకాలు,అన్నదాన కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు వీధి ప్రజలు పాల్గొన్నారు.

వైభవంగా మొహర్రం వేడుకలు



నవ తెలంగాణ-క్రిష్ణా

మత సామరస్యానికి ప్రతీక ప్రజలందరూ సోదర భావంతో జరుపుకునే ఏకైక పండుగ మొహర్రం. హిందూ, ముస్లింలు అనాదిగా జరుపుకునే మొహర్రం పండుగను బుధవారం మండలంలోని తంగడిగి గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం నుంచి సవార్లను ప్రారంభించి గురువారం ఆఖరి మొహరం దినం కావడంతో పీర్ల దేవుళ్లను ఊరేగించారు, గ్రామంలోని ఖాజప్ప, ఖాసిం, గుంతుల్ బాబు పీర్ల దేవుళ్లను మోస్తారు. ఈ ఉత్సవాలకు వివిధ రాష్ట్రాల నుంచి ప్రజల వచ్చి తమ మొక్కలను తీర్చుకుంటారు. ఉత్సవాల సందర్భంగా పీర్లను పట్టుకునే వారి శరీరంలో దేవుడు ప్రవేశిస్తాడని, పీర్ల ఉత్సవాలలో పీర్ల వెంబడి అగ్ని గుండంలోంచి నడిచి రావడం ఆకర్షణీయంగా ఉంటుంది. వారు చెప్పే మాటలు నిజమవుతాయనే విశ్వాసంతో ప్రజలు పీర్లు లేవగానే దేవుని ముందు నిలబడి తమ కష్టసుఖాలను వెలిబుచ్చుకొని పరిష్కారం కోసం కోరుకుంటారు. దారి పొడవునా పాదాలకు నీళ్లను పోస్తారు, గ్రామస్తులు అగ్నిగుండం చుట్టూ డప్పులతో అలై నాట్యమాడుతూ సంబరాలు చేసుకుంటారు, ఆఖరి రోజున గొర్లను బలి ఇచ్చి నైవేద్యంగా సమర్పిస్తారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దతన పాల్గొని సంబరాలు చేసుకుంటారు.

నారాయణపేట మెడికల్ కాలేజ్‌కు అధ్యాపక పోస్టులు మంజూరు

నవతెలంగాణ-నారాయణపేట

నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి కృషి వల్ల నారాయణపేట మెడికల్ కాలేజ్‌కు రాష్ట్ర ప్రభుత్వం 109 అధ్యాపక పోస్టులు మంజూరు చేయించడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారని కౌన్సిలర్ ఎండీ.సలీం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి గత రెండు రోజుల క్రితం పేట మెడికల్ కాలేజీకి పోస్టులు మంజూరు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్‌ను కోరడం జరిగిందన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నారాయణపేట వైద్య కళాశాలకు 25 ప్రొఫెసర్, 28 అసోసియేట్ ప్రొఫెసర్, 56 సహాయక ప్రొఫెసర్ మొత్తం 109 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేస్తూ మంజూరు చేస్తూ జీవో జారీ చేసిందని తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధితో పాటు పేద ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం అందించాలని గొప్ప ఆశయంతో ఎమ్మెల్యే పనిచేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి సారథ్యంలో రానున్న రోజుల్లో పేట నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింతగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

తహసీల్దార్ కార్యాలయాలలో..

తుప్పు పడుతున్న జనరేటర్లు

- లక్షల ప్రజాధనంపైన అధికారుల నిర్లక్ష్యం
- వినియోగంలోకి తేవాలని ప్రజల డిమాండ్



నవతెలంగాణ-అచ్చంపేట

తహసీల్దార్ కార్యాలయాలలో ప్రజలకు ఇబ్బందులు కలగకూడదు అనే ఉద్దేశంతో మెరుగైన సౌకర్యాల కోసం, కరెంటు సమస్య ఏర్పడినప్పుడు సేవలకు అంతరాయం కలగకూడదు అనే ఉద్దేశంతో లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ జనరేటర్లు ఏర్పాటు చేశారు. అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యం కారణంగా జనరేటర్లు వానకు తడుస్తూ.. ఎండకు ఎండుతూ.. విలువైన పరికరాలు తుప్పు పట్టిపోతున్నాయి. లక్షల రూపాయల ప్రజాధనం వృధా అవుతుంది. నాగర్ కర్నూలు జిల్లాలో 20 మండలాలు ఉన్నాయి. ఒక్కొక్క తాసిల్దార్ కార్యాలయానికి మూడు లక్షల రూపాయలు విలువ చేసే జనరేటర్లు ఏర్పాటు చేశారు.

ప్రస్తుతం వర్షాకాలం చినుకుల వర్షానికి విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. విద్యుత్ శాఖ అధికారులు కూడా సమస్యలు వచ్చినప్పుడు పరిష్కారం కోసం కొంత సమయం విద్యుత్ సేవలు నిలుపుదల చేస్తారు. ఇలాంటి సందర్భంలో ప్రజలకు సేవలు అందించడంలో జాప్యం జరుగుతుంది. జనరేటర్లు వినియోగంలో ఉంటే ప్రజలకు సేవలు సులభంగా అయ్యేవి. భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా తహసీల్దార్ కార్యాలయం అప్పగించారు.

అధికారుల దృష్టికి తీసుకెళ్తాం..



తహసీల్దార్ కార్యాలయాలలో జనరేటర్లు నిరుపయోగంగా ఉన్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి వినియోగంలోకి తెచ్చే విధంగా ప్రయత్నిస్తాం.

– మాధవి, ఆర్డిఓ అచ్చంపేట.

భూములు కొనుగోలుదారులు, వారసత్వంగా ఉన్న భూములను పేర్లు మార్పిడి కోసం ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకొని రిజిస్ట్రేషన్ కోసం తహసీల్దార్ కార్యాలయాలకు ప్రజలు వస్తున్నారు. కరెంటు సమస్య కారణంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ తీవ్రంగా జాప్యం జరుగుతుంది.

దీంతో ప్రజలు గంటల తరబడి కార్యాలయం వద్ద నిరీక్షణ చేస్తున్నారు. రైతులు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని తహసీల్దార్ కార్యాలయాలలో జనరేటర్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు రైతులు రెవెన్యూ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా పండుగ సాయన్న జయంతి



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రంలోని పాతపేట వీధిలో బుధవారం పండుగల సాయన్న జయంతి వేడుకలను విధిరాజు సంఘం. ముదిరాజ్ సంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిత్తం దారులకు నిజం నిరంకుష పాలనకు వ్యతిరేకంగా బందుకు ఎత్తి బహుజనుల పక్షాన పోరాటం చేసిన నల్లమాల ఉద్యమ వీరుడు భూస్వాముల ఆట కట్టించి పేదల ఆకలి తీర్చిన మన మనసున్న మహారాజు పోరాటాల తెలంగాణ అధ్యకుడు తెలంగాణ రాబిన్ హుడ్ దక్షిణ భారతదేశంలో రెండు కోట్ల జనాభా కలిగిన ముదిరాజుల ముద్దుబిడ్డలు కలిగిన ముదిరాజు ముద్దుబిడ్డలు పేదల పెద్దది పండుగల సాయన్న జయంతి నిర్వహించామన్నారు. మహావీరునికి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో శివరామరాజు, చందాపురం రవి, రాము, తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ : బహుజన వీరుడు చరిత్ర మరిచిన వీరుడు, తెలంగాణ రాబిన్ హుడ్, బహుజన పక్షపాతి పండుగ సాయన్న జయంతి వేడుకలను బుధవారం మఖ్తల్ పట్టణంలోని ముదిరాజ్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ పెద్దలు పండుగ సాయన్న చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలానికి చెందిన పండుగ సాయన్న. అణగారిన వర్గాల కోసం పోరాడారని తెలిపారు. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి, పేద ప్రజలకు సంపదను పంచి పెట్టాడని ముదిరాజ్ నాయకులు అన్నారు. రజాకార్లు, దోపిడీ దారులను గడగడలాడించిన గొప్ప యోధుడు పండుగ సాయన్న అని కొనియాడారు. కుట్రలు, కుతంత్రాలు చేసి పండుగ సాయన్నను హతమారిస్తే వేలాదిగా ప్రజలు తరలి వచ్చి దోపిడీదారులను సామూహికంగా హతమార్చారని తెలిపారు. ఇప్పటికీ పల్లెల్లో పండుగ సాయన్న వీరోచిత గాథలు పాటల రూపంలో సజీవంగా ఉన్నాయన్నారు. మఖ్తల్ పట్టణంలో అతి త్వరలో పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని ముదిరాజ్ నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నేతలు బి.నర్సిములు, వాకిటి అంజయ్య ఆచారి, డాక్టర్ శ్రీరామ్, తిరుపతి నర్సిములు, వల్లంపల్లి లక్ష్మణ్, కావలి ఆంజనేయులు, కర్ని గోపి, నర్సింహ మూర్తి, శ్రీనివాస్, వాకిటి శ్యామ్, మామిళ్ల పృథ్వీరాజ్, వాకిటి హన్మంతు, లొడ్డ అంజి, వాకిటి అశోక్, వాకిటి రమేష్, శ్యాం సుందర్, ఆనంద్, కల్లూరి గోవర్ధన్, వల్లంపల్లి మధు,వి. ప్రవీణ్, గురు, ఈసరి శ్రావణ్, రంకుల అంజి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఏకలవ్య జయంతి ఉత్సవాలు



నవతెలంగాణ-ధన్వాడ

మహాభారతంలో వీలు విద్యలో ఆరితేరిన ఎరుకల కులానికి చెందిన ఏకలవ్య మహారాజుకి మహాభారతంలో ఒక పాత్ర ఉన్నది. బుధవారం నారాయణపేట జిల్లా లో గవర్నమెంట్ చిల్డ్రన్ ఆస్పత్రి దగ్గర తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం టీఏవైఎస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పాతపల్లి నరసింహ ఏకలవ్య జయంతి కార్యక్రమం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, రవి, అశోక్, చంద్రకాంత్, బాలాజీ, కురుమయ్య, పాల్గొని 150 మంది ఏకలవ్య జయంతి సందర్భంగా అన్నదానం చేస్తూ ఎరుకల ఆరాధించే దేవుడుగా ఏకలవ్యుడని మాట్లాడుతూ ఎరుకల కులస్తులను ప్రభుత్వం గుర్తించాలని రాజకీయంగా ఎరుకల ప్రజలు ఎదగాలని. ఎరుకల కుల ప్రజలు ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ రంగంలో వెనుకబడి ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం. ఎరుకల ప్రజలను గుర్తించాల్సిన అవసరం ఉందని.

ఎన్నో ప్రభుత్వాలు మారినా కూడా ఎరుకల ప్రజల బతుకులు మారడం లేదని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షులు పాతపల్లి నరసింహ మాట్లాడుతూ ఎరుకల ప్రజలకు అండగా ఉంటుందని ఎరుకల ప్రజలకు హామీ ఇచ్చారు. వచ్చే ఎలక్షన్లలో ఎరుకల ప్రజలు స్థానిక ఎన్నికలలో పోటీ చేయాలని ఎరుకల ప్రజలకు పిలుపునిచ్చారు. రాజకీయంగా ఎదుగుతనే ఎరుకల కులం సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు.

మఖ్తల్ : పట్టణ కేంద్రంలో ఎరుకలి సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని నియోజవర్గ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్యుడి చిత్రపటానికి పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఏకలవ్యుడి త్యాగనిరతి ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ మొగులప్ప, అధ్యక్షులు రుద్రసముద్రం వెంకటయ్య, కర్ని వెంకటప్ప, డీసీఎం మొగులప్ప, నాగరాజు, లారెన్స్, మాగనూర్ మండలం అధ్యక్షులు భీమేష్, ఆశప్ప, కృష్ణ మండలం అధ్యక్షులు హనుమంతు పాల్గొన్నారు.



టీజేఏసీ ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి



నవతెలంగాణ -వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో టీజేఏసీ ఆధ్వర్యంలో పండుగ సాయన్న 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ ఈయన పేద ప్రజలకు దానధర్మాలు చేశాడన్నారు.

తెలంగాణ రాబిన్ హుడ్‌గా ఈయన సుపరిచితుడని భూస్వాములను పెత్తందారుల దగ్గర ఉన్న ధనధాన్యాలు దోచి పేదలకు పంచినటువంటి బహుజన పోరాట యోధుడని విరాళాలు తీసుకుని పేదలకు పంచేవాడని ధనవంతులను, భూస్వాములను కొట్టి పేదలకు పెట్టాలన్న ఒక్క సూత్రం ద్వారానే ఆదిపత్య శక్తులపై యుద్ధం చేశారని బహుజనులపై ఏ వర్గాలు ఆధిపత్యం చెలా యిస్తున్నాయి.

ఆ రోజులలో ప్రజలు కరువుకాటకాల ఉండేవారిని భూస్వామిల దగ్గర వంగి వంగి నడవాల్సి వచ్చేదని ఈ పరిస్థితులను చూసిన ఆయన ప్రచువరిల్లాలని ఈ పరిస్థితిని మార్చాలని ఆయనను తలంపు పెరిగిందని ఎదిరించడానికి ఆయన సాయుధుడు అయ్యాడని ఆయన అన్నారు. ఆయన ఎదిరించడానికి సాయిదళాన్ని ఏర్పాటు చేసుకున్నారని ప్రజలు ఆయనకు పెరుగుతున్న ఆదరాభిమానాలను భూస్వాములు తట్టుకోలేక తప్పుడు కేసులు పెట్టేవారని ఈయనను అడ్డు తొలగించడానికి నిజాంపై ఒత్తిడి తెచ్చి అరెస్టు చేయించారని కొందరు ఆయన నన్ను విడిపించాలని వనపర్తి మహారాణి శంకరమ్మపై వత్తిడి తెచ్చారని చివరికి ఎలాగైనా అతన్ని హతమార్చాలని ఎన్నో విధాలుగా ప్రయత్నించి అతను తలను నరికి ముండెం ఒక దగ్గర తల ఒక దగ్గర విసిరేసారని ఈయన చావును చూసిన ప్రజలు ఎస్పీపై ఎదురు తిరగబడితే జనాగ్రహాన్ని చూసిన ఎస్పీ చనిపోయారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భూరోజ గిరిజాచారి, గంధం నాగరాజు, మండ్ల దేవన్న నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విద్యావంతుల వేదికకు ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ రాజీనామా

నవ తెలంగాణ-ఊట్కూ ర్

తెలంగాణ విద్యావంతుల వేదికకు ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ బుధవారం రాజీనామా చేసినట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వ్యక్తిగత కారణాల వల్ల విద్యావంతుల వేదికకు సమయం కేటాయించడం లేదని అందుకుగాను తాను మనస్ఫూర్తిగా రాజీనామా చేస్తున్నానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం లో ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో విద్యావంతుల వేదిక ప్రధాన భూమిక పోషించిందని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తామన్నారు. ఏది ఏమైనప్పటికీ తనకు సహకరిం చిన వేదిక రాష్ట్ర సభ్యులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇకముందు తెలంగాణ విద్యావంతుల వేదికకు తనకు ఎలాంటి సంబంధం ఉండదని పేర్కొన్నారు.

నేడు కొల్లూర్ రైతు వేదికలో.. రుణమాఫీ సంబరాలు

- లక్ష లోపు రుణమాఫీ

నవతెలంగాణ-ఊట్కూర్

కొల్లూర్ రైతు వేదికలో గురువారం మధ్యాహ్నం 3గంటలకు ముఖ్యమంత్రి చే నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభం అలాగే లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారు. రైతు వేదిక ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించొచ్చు, వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం) ద్వారా ముఖ్యమంత్రి రైతులతో నేరుగా మాట్లాడటం జరుగుతుందని, రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే మండల పరిధిలోని కొల్లూర్ రైతు వేదికల్లో రుణమాఫీ లబ్ధిదారులతో సంబరాలు జరుపుకోనున్నారని మండల వ్యవసాయ శాఖ అధికారి గణేష్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులు, బ్యాంకు ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు ఈ సంబరాల్లో పాల్గొంటారన్నారు. కావున రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు.

మొహరం వేడుకలు మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ - ఊట్కూర్

మొహర్రం పండుగ సందర్భంగా మండల కేంద్రమైన ఊట్కూర్‌లో పెద్ద పీర్లను మక్తల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి దర్శించుకుని దట్టీలు పూలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గుడి ప్రహరీ గోడ నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు గ్రామ దేవత సుంకులమ్మ గుడి నిర్మాణానికి దాతలు సహకారాలు అందిస్తున్నారు. ఎవరికి తోచిన విధంగా వారు ఆర్థికంగా సహకరిస్తున్నడంతో నిర్మాణం పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. బుధవారం గుడి చుట్టూ ప్రహరీ గోడ, సీసీ బెడ్ కోసం సుంబు కృష్ణయ్య ఎస్.రామేశ్వర్ రెడ్డిలు రూ.1,00,116 ఇచ్చేందుకు అంగీకరించారు. అందులో రూ.50వేలు బుధవారం ఇచ్చారు. మిగిలిన రూ.50వేలు కూడా నిర్మాణం పనులు నడుస్తున్న సమయంలో ఇస్తామని చెప్పినట్లు గుడి నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు. ఆర్థిక సహకారం అందించిన దాతలకు పెబ్బేరు పట్టణ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నేడు ఎమ్మెల్యే రాక



నవతెలంగాణ-ఆత్మకూర్

ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయబోతున్న రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ మక్తల్ నియోజక వర్గంలోని ఆత్మకూరు మండల పరిధిలోని బాలకిష్టాపురం గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయం నుండి ఆత్మకూరు గాంధీ చౌక్ వరకు రైతుల సమక్షంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర గీత సెల్ చైర్మన్ నాగరాజు గౌడ్ వస్తున్నారు. ఉదయం 9గంటలకు ర్యాలీ ప్రారంభమ వుతుంది. కావున మండల పరిధిలోని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బృందావన్ గార్డెన్ పనుల పరిశీలన



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల/ధరూర్

నియోజకవర్గం ధరూర్ మండలంలోని పర్యటనలో భాగంగా జూరాల ప్రాజెక్టుకు సమీపంలో నిర్మాణం అవుతున్న బృందావనం గార్డెన్ నిర్మాణపు పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కు వివిధ ప్రాంతాల నుంచి ప్రాజెక్టును నీటి ప్రవాహం చూడడానికి పర్యాటకులు చాలామంది జూరాల ప్రాజెక్టుకు వస్తూఉంటారని, వారికి అహ్లాదకరమైన ప్రదేశం ఉండే విధంగా ఈ ప్రాంతంలో ఒక పర్యాటక కేంద్రంగా మార్చే విధంగా బృందావనం పార్కును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రూ. 15 కోట్లతో ఈ పార్కు నిర్మాణం పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఇటీవల సీఎంని కలిసినప్పుడు బృందావనం గార్డెన్ పార్కు నిర్మాణానికి కూడా ఇంకా రూ.10 కోట్లు నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే పర్యాటకులకు అన్ని హంగులతో సరికొత్త గా బృందావనం పార్కును ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. భవిష్యత్తులో ఇక్కడ మంచి ఒక పార్కు, హెూటల్స్, అన్ని హంగులతో కలిగే విధంగా నూతన నిర్మాణాన్ని ఏర్పాటు చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి , పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రామరెడ్డి, శివారెడ్డి, ప్రభాకర్ గౌడ్, అజయ్, డీ.ఆర్ విజయ్, రాధాకృష్ణారెడ్డి, రాఘవేంద్ర రెడ్డి,డీ.వై రామన్న ,విజయ భాస్కర్ రెడ్డి, భగీరథ వంశీ, కురుమన్న మహబూబ్, ఈశ్వర్, హనుమంత్ రెడ్డి, కొత్త గణేష్, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ గౌడ్, కృష్ణ , పవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతె లంగాణ - జోగులాంబ గద్వాల/ధరూర్

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం సందర్భంగా సంతోషం వ్యక్త పరుస్తూ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రైతులతో కలిసి ఈ రోజు ధరూర్ మండలం చింతరేవుల గ్రామ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని సోనియమ్మ ఆశీస్సులతో రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో సందర్భంగా ప్రజలకు రైతులకు చెప్పడం జరిగింది. అందులో భాగంగా రేపటి నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం కానుంది. మొదటి విడతగా రైతులకు లక్షలోపు రుణమాఫీ చేయడం జరుగుతుంది. ఆగస్టు 15 నాటికి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించే సందర్భంగా గ్రామ గ్రామాలలోని రైతులు సంతోషాలతో సంబరాలను జరుపుకోవడం జరుగుతుంది. ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షరుణమాఫీ చేస్తున్న సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి గారికి గద్వాల నియోజకవర్గ ప్రజల తరఫున గద్వాల రైతాంగం తరపున హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రామిరెడ్డి రెడ్డి, ప్రభాకర్ గౌడ్, అజయ్, డి.ఆర్ విజయ్, శివారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, డి.వై రామన్న ,విజయ భాస్కర్ రెడ్డి, భగీరథ వంశీ, కురుమన్న మహబూబ్, ఈశ్వర్, హనుమంత్ రెడ్డి, కొత్త గణేష్, శ్రీనివాస్ రెడ్డి, పూడూరు చిన్నయ్య , నరేష్ గౌడ్, కృష్ణ , పవన్ రెడ్డి, రైతులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నష్టాల్లో.. సీడ్ పత్తి రైతులు

- 200 ఎకరాలు పంట నష్టం
- ఆదుకోవాలని రైతుల వేడుకోలు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇటిక్యాల మండలం బుడ్డారెడ్డిపల్లి గ్రామ రైతులు స్టెరైల్ పత్తి పంట సాగు చేయగా రైతులకు సీడ్ ఆర్గనైజర్ ఇచ్చిన విత్తనాలు 100లో 80శాతం కమర్షియల్ సీడ్ పత్తి విత్తనాలు ఇవ్వగా 20శాతం విత్తనాలు మాత్రమే ఉండడంతో సాలులో 15 మొక్కలు సీడ్ సాగుకు అనుకూలంగా ఉండడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ విషయమై మల్దకల్ మండలం గార్లపాడు కు చెందిన సీడ్ ఆర్గనైజర్ రాములను సంప్రదించగా కంపెనీ ఇచ్చిన విత్తనాలలో ఫాల్టు ఉన్న మాట వాస్తవమేనని కంపెనీ వారితో మాట్లాడి న్యా యం చేస్తామని ఆర్గనైజర్ పేర్కొంటున్నట్లు రైతులు తెలిపారు. సాగు చేసిన పంటకు వచ్చిన విత్తనాలలో క్వింటాకు 50 వేలకు బదులు 60 వేల రూపాయలు ఇస్తామని సాగు చేయమని ఆర్గనైజర్ రైతులకు సూచిస్తుండగా ఉన్న కొద్ది మొక్కలని మేము చేయడం వల్ల పంట దిగుబడిలో 6 క్వింటాలకు బదులు కేవలం రెండు క్వింటాలు మాత్రమే వస్తుందని, దీంతో పంట సాగులో తమ శ్రమ, పెట్టుబడి వృధా అవుతోందని రైతులు వాపోతున్నారు. కంపెనీ వా రు జరిగిన నష్టాన్ని గుర్తించి తమకు న్యాయం చేయాలని రైతులు కోరు తున్నారు. ఇప్పటికే ఇతర రైతుల నుంచి భూమిని కౌలుకు తీసుకొని సాగు చేశామని, ఇప్పటికే ఎకరాకు లక్షన్నర పెట్టుబడి అయిందని, పూత వచ్చే దశలో ఇలాంటి పరిస్థితి దాపురిస్తుందని ఊహించలేదని అన్నారు. ఇలాంటి పత్తి విత్తనాలు జిల్లాలో 200 ఎకరాలలో సాగు చేస్తున్నారని, ఈ రకం సాగు చేస్తున్న రైతులు ఈ పత్తి పంట సాగు వల్ల నష్టపోతున్నట్లు పేర్కొంటున్నారు.

నేడురైతు వేదికలో రుణమాఫీ సంబురాలు

పెద్దకొత్తపల్లి : గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్య మంత్రి, జూపల్లి కృష్ణారావు రుణమాఫీ లాంచనంగా ప్రారంభం, లబ్ధిదారులతో ముఖాముఖి గా మాట్లాడుతారని మండల ఇన్చార్జి వ్యవసాయ అధికారి శ్రీరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు వేదిక పెద్దకార్పాముల ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించొచ్చునని, వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం)ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్ధిదారులతో సంబురాలు జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి రైతులు. బ్యాంకు అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పేదలకు అండగా.. సీఎం సహాయ నిధి

- కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న ఎంతోమంది పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందని యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు చింతల మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం ఊరుకొండ మండలంలోని ఊరుకొండ పేట గ్రామానికి చెందిన వాగుల్దాస్ రేణుక భర్త సత్యనారాయణ కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 45వేల చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు. జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందజేస్తున్నామని కాంగ్రెస్ యువజన మాజీ అధ్యక్షులు చింతల మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సైబాజ్, శ్రీశైలం, అంజయ్య శ్రీనివాసులు, వెంకటయ్య, ఆరిఫ్, మసుమ్, షాకీర్ తదిరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు నీరందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే

- జూరాల కుడి కాలువకు నీటి విడుదల
- కృష్ణమ్మకు పూజలు చేసిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ - ఉద్యోగులను గద్వాల

నడిగడ్డలో ప్రతి ఎకరాకు సాగునీరందించడమే లక్ష్యం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో పాలమూరు బిడ్డల తెగువ చూసిన ఒకప్పటి వలసల జిల్లా పాలమూరు ఇప్పుడు అన్నపూర్ణగా మారిందని అన్నారు. బుధవారం గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కుడికాలువకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో పాలమూరు జిల్లా కరువు జిల్లాగానే కష్టాలను, కన్నీటిని దిగమింగుకుని ఇక్కడి జనం బతుకు జీవుడా అంటూ వలసలు వెళ్లేలా చేసిందని అన్నారు.కరువుతో అల్లా డుతున్న ప్రజల ఆకలిని....అవసరాలను తీర్చేందుకు ముం దు కొచ్చిందన్నారు.జూరాల ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేశామని, రైతులకు రైతు బంధు, వ్యవసాయానికి 24గంటలు ఇవ్వడంతో పాటు.. సాగు నీటి అవసరాల కోసం రిజార్వయర్‌లను పూర్తి చేసి వ్యవసాయానికి పెద్ద పీట వేసిందన్నారు. సాగునీటిని అవసరాల కోసం కుడి కాలువ ద్వారా నీటి విడుదల చేసినట్లు పేర్కొన్నారు.కృష్ణా నదికి వరద ఉధృతి పెరగడంతో ఆల్మట్టి డ్యామ్ గేట్లు ఎత్తివేశారని, దీంతో దిగువన ఉన్న నారాయణ పూర్ జలాశయంలోకి వరద చేరుకుంటోందన్నారు. నారాయణపూర్ డ్యామ్ గరిష్ఠ స్థాయికి చేరుకోనుందని, దీంతో డ్యామ్ గేట్లు ఎత్తి దిగువన జూరాలకు నీటిని విడుదల చేయనున్నారు. గద్వాల జిల్లా రైతాంగం 30 ఎకరాల నుంచి 50 ఎవరాల వరకు సాగునీరు రైతులకు పుష్కలంగా అందించడం జరుగు తుందన్నారు.రైతులు పంటను పండిం చుకోవడానికి నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. రైతులు నీటిని వృధా చేయకుండా క్రమ పద్ధతిలో వాడుకోవాలని సూచించారు. జూరాలకు వస్తున్న వరద నీటిని దృష్టిలో ఉంచుకుని నెట్టెంపాడు ఎత్తిపోతల ద్వారా ర్యాలంపాడు, గూడెందొడ్డి పంపు మోటార్లు ఇప్పటికే ఆన్ చేశామని, రిజర్వాయర్ల ద్వార కాలువలకు సాగు నీరు వదలడం జరుగుతుందన్నారు. అయితే నీటి విడుదలతో ధరూర్, గద్వాల, మానవపాడు, ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రాం రెడ్డి, శివారెడ్డి, ప్రభాకర్ గౌడ్, అజయ్, డి.ఆర్ విజయ్, రాధాకృష్ణారెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, డి.వై రామన్న ,విజయ భాస్కర్ రెడ్డి, భగీరథ వంశీ, కురుమన్న, మహబూబ్, ఈశ్వర్, హనుమంత్ రెడ్డి, కొత్త గణేష్, శ్రీనివాస్ రెడ్డి, బషీర్, నరేష్ గౌడ్, కృష్ణ , పవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బాలల హక్కులు, చట్టాలపై అవగాహన

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం గద్వాలలోని స్థానిక షెడ్యూల్ కులాల బాలికల కళాశాల వసతిగృహం వద్ద బాలల హక్కులు , చట్టాలు, న్యాయం అంశాలపై రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ సంయుక్తంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోషల్ మొబిలైజర్ మద్దిలేటి, వడ్డే లత, ధనలక్ష్మి , విజ్జు లత మాట్లాడుతూ విద్యార్థులు రాజ్యాంగం కల్పించిన హక్కులను పొందుతూ బాధ్యతలను విస్మరించరాదని సూచించారు. కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కొమ్ము చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో ప్రతి సంవత్సరం 1.5 మిలియన్ల మంది చిన్నారులకు బాల్య వివాహాలు జరుగుతున్నాయని, పిల్లల శ్రేయస్సు అనే అంశం పై దేశాలను అంచన వేసే సూచికలో 176 దేశా లలో భారత దేశం 113వ స్థానంలో ఉందని పేర్కొన్నారు. 2011 జన్మభా లెక్కల ప్రకారం, భారతదేశంలో దాదాపు 259.6 మిలియన్లమంది పిల్లల్లు బాలకార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కల ప్రకారం ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక చిన్నారి, ప్రపంచంలో ప్రతి 30 సెకండ్లకు ఒక చిన్నారి అదృశ్య మవుతున్నారన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రకారం మానవ అక్రమ రవాణాలో తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బాలలు హక్కుల ఉల్లంఘనకు గురికావడంతో వారికి న్యాయం అందడం లేదని గుర్తు చేశారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్షణ సాధన కోసం ఏకాగ్రత కలిగి ఉండాలన్నారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం అధికారి జ్యోతి, విద్యార్థు, కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ సోషల్ మో బిలైజర్స్ ధనలక్ష్మి విజ్జు లత, వడ్డెలత, కుర్వ మద్దిలేటి పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న.. 44వ జాతీయ రహదారి

- రోడ్డుకు ఇరువైపుల దాబాలు,దుకాణాలు
- ఇబ్బందుల్లో వాహనదారులు, ప్రజలు



నవతెలంగాణ - ఉండవల్లి

44వ జాతీయ రహదారి రోడ్డు కబ్జాకు గురవుతోంది. జాతీయ హైవే అథారిటీ అధికారులు పట్టించుకోకపోవడంతో రోడ్డుకి ఇరువైపులా దుకాణాలు, దాబాలు ఏర్పాటు చేస్తున్నారు. రాత్రి వేళలో పార్కింగ్ స్థలాలు లేని చోట వాహనాలు నిలుపుదల చేస్తుండటంతో పలు ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన దుస్థితి నెలకొందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు సందర్భాలలో రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశాలు లేకపో లేదని వాపోతున్నారు. దాదాపు 75 కిలోమీటర్ల పరిధిలో రాష్ట్ర సరిహద్దు నుంచి కొత్తకోట టోల్గేట్ పరిధి వరకు పుల్లూరు టోల్గేట్ పరిధిలోకి వస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు కబ్జాకు గురికాకుండా తగు చర్యలు చేపట్టాల్సి ఉంది.

రోడ్డు గుండా భద్రత ఏర్పాట్లు శూన్యం..

44వ జాతీయ రహదారి వెంబడి రోడ్డు భద్రత ఏర్పాట్లు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు లేకపోలేదు. ఈ మధ్య కాలంలోనే పుల్లూరు టోల్గేట్ వద్ద అకస్మాత్తు మనిషి మీద బస్సు ఎక్కి దిగడంతో అక్కడక్కడ మనిషి మృతి చెందాడు. ఇలాంటి ప్రమాదాలు కోకొల్లాలు. తగినన్ని స్పీడ్ బ్రేక్ లేకపోవడం, సూచిక బోర్డులు అమర్చకపో వడం, అధికారుల పర్యవేక్షణ లేకపో వడం, తగినంత సిబ్బంది లేకపోవడంతో ఇలాంటి సంఘటనలు చేసుకుంటున్నట్లు పేర్కొంటున్నారు.

రాత్రి వేళలో లైటింగ్ ఏర్పాటు చేయాలి..

సౌకర్యాలు కరువు. 44వ జాతీయ రహదారి వెంబడి భారీ వాహనాలు నిలుపుదాల కోసం సౌకర్యాలు లేకపోవడంతో నిలిపి విశ్రాంతి అనంతరం వెళ్లే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వాహనాలు నిలుపుకోవడానికి రోడ్డు వెంబడి సౌకర్యం లేకపోవడంతో దాబాల వద్ద, హోటల్‌ల ముందు ఆపుకొని సేద తీసుకునే పరిస్థితులు నెలకొన్నాయి.

పర్యవేక్షణ అంతంతమాత్రమే..

44వ జాతీయ రహదారి హైవేకు మెయింటెనెన్స్ శాఖ ఉన్న చుట్టపు చూపుగా వచ్చి చూడడం తప్పా సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవు. రాత్రి వేళల్లో భారీ వాహనాలు వచ్చినప్పుడు సిగ్నల్ లేకపోవడం ఇబ్బందిగా మారుతోంది. రోడ్డు ఎత్తు, తగ్గులు ప్రమాద సూచికలు లేకపోవడం. డివైడర్లు ఎక్కడబడితే అక్కడ ఉండడం తదితర కారణాల వల్ల పలు ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన దుస్థితి నెలకొంది.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి..

44 జాతీయ రహదారి ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తకోట వరకు 75 కిలోమీటర్ల విస్తీర్ణంలో పుల్లూరు టోల్ గేటు అధికారులకు సంబంధించింది. దుకాణాలు, హోటళ్ల , వాహనాలు నిలుపుదల , ప్రమాదాలు, దొంగల బెడద వంటివి చోటుచేసుకుంటున్న సందర్భాలు లేకపోలేదు. వీటి ఆచూకీ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

మూత్రశాలలు మరుగుదొడ్లు కరువు...

రోడ్డు వెంబడి అనువుగా ఉండే స్థలాల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమైనట్లు వాహనదారులు పేర్కొంటున్నారు.ముఖ్య కూడళ్లలో, ప్రజల రద్దీ ఎక్కువ ఉన్నచోట నీటి వసతి, మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలి. 44వ హైవే జాతీయ రహదారిలో మరుగుదొడ్లు ,మూత్రశాలను శుభ్రపరచడంలో తగిన సిబ్బందిని ఏర్పరచకపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. దీంతో దుర్వాసన వెదజల్లుతుండడంతో ఈగలు, దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యా ల బారిన పడే అవకాశాలు లేకపోలేదు. పరిసరాలతో పాటు ఈ అపరిశుభ్రత చోటు చేసుకోవడంతో జాతీయ రహదారి వెంబడి హోటళ్లు, దాబాల ముందు ప్లాస్టిక్ కవర్లు, కాగితాలు , మురికి నీరు , వ్యర్థ పదార్థాలని అక్కడే వేస్తుండడంతో అపరిశుభ్రంగా మారుతోంది. పర్యవేక్షించిన అధికారులు పట్టించుకోకపోవడంతో దుర్వాసనతో వెదజల్లుతుంది. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి వాహనదారులు , ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ఘనంగా తొలి ఏకాదశి

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం ప్రజలు నియమ నిష్ఠలతో అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో పేరుగాంచిన ఊరుకొండపేట పబ్బతి ఆంజనేయస్వామి దేవస్థానం తొలి ఏకాదశి సందర్భంగా భక్తులతో కిలకటలాడుతా దర్శనమిచ్చాయి. ఊరుకొండ పేట గ్రామ అర్చకుల ఇంటి నుంచి స్వామివారి ప్రతిమను పల్లకీలో గ్రామ ప్రజలు, భక్తుల భజన పాటలతో గ్రామ పుర వీధుల గుండా దేవాలయనికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు భగవంతుని దర్శనం కల్పించారు.

అనంతరం ఆలయంలో వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ పాలక మండలి సభ్యులు, దేవాలయ అధికారులు, గ్రామ ప్రజలు, భక్తులు, అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మొహర్రం

- ఘనంగా పీర్ల నిమజ్జనం
- వేడుకల్లో గ్రామ పెద్దలు, యువకులు



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్ మండలం నెట్టంపాడు గ్రామ వాసులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. బుధవారం ముస్లింలు ప్రత్యేకంగా ఉపవాసదీక్షలు చేపట్టారు.గ్రామము లో ఉన్న మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సాయంత్రం పీర్లను పురువీధుల గుండా ఊరేగించి నిమజ్జనం చేశారు. పిల్లలు, పెద్దలు కోలాటాలు, ఆటపాటలతో డప్పుచప్పుళ్ల మధ్య పీర్ల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఊరుకొండ

కులమతాలకు అతీతంగా హిందూ ముస్లింలు కలిసి జరుపుకునే పండుగ మొహర్రం అని, ఊరుకొండ మండల కేంద్రంలో పాటు మండలంలోని పలు గ్రామలలో ప్రజలందరూ కలిసి మొహర్రం పండుగను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పలు గ్రామాలలో ప్రజలు మొక్కులు తీర్చుకోవడానికి పిర్లకు దట్టీలు, కొబ్బరి కుడుకలు సమర్పించుకున్నారు. మరికొందరు బెల్లం, గోధుమ పిండితో చేసిన మాలిద్దా, ఫ్యాతాలుగా సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు.

అందరికీ ఆదర్శం ఏకలవ్యుడు

- ఎరుకలి సంఘం నాయకులు



నవతెలంగాణ - పెంట్లవెల్లి

అందరికీ ఆదర్శం ఏకలవ్యుడు అని ఎరుకలి సంఘం నాయకులు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం పాత బస్టాండ్ ఆవరణలో గిరిజన ఎరుకల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఏక లవ్యుడి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయన గొప్పతనాన్ని వివరించారు. ఎరుకలి సంఘం నాయకులు మాట్లాడుతూ ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకొని ప్రతి సంవత్సరం ఆయనను స్మరించుకుంటూ వేడుకలను నిర్వహి స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎరుకల సంఘ అధ్యక్షులు యాదగిరి నాగరాజు, జనరల్ సెక్రటరీ కోన్ రెడ్డి బాలచంద్రుడు, కోశాధికారి మానవపాడు శ్రీనివాసులు, బాలచంద్రి, పెద్ద నరసింహ, శివుడు, రాజు పాల్గొన్నారు.

పోరాట యోధుడు పండుగ సాయన్న

- పెబ్బేటి మల్లికార్జున్

నవతెలంగాణ - కందనూలు

పోరాట యోధుడు పండుగ సాయన్న అని పెబ్బేటి మల్లికార్జున్ అన్నారు. బుధవారం పడుగ సాయన్న జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రజలను నిజాం నవాబులు భూస్వాములు దొరల పెత్తనం చలాయిస్తున్న సమయంలో తెలంగాణ ప్రజల విముక్తి కోసం పుట్టిన వాడే పండుగ సాయన్న అని అన్నారు. నవాబులను , భూస్వాములను పెత్తం దారులను ఎదిరించడమే కాక ప్రజలలో చైతన్యం తెచ్చిన మహా పోరాట యోధుడని, ముదిరాజ్ సమాజ్ వర్గానికి చెందిన పండగ సాయన్న తెలంగాణ ప్రజల గుండెల్లో చిరకాలం ఉంటాడని అన్నారు. ఈ మొహరం పండుగ రోజు ఆయన జయంతి ఉత్సవాలను ప్రతిఏటా జరుపుకుంటామని ప్రతి ఒక్క రూ పండుగ సాయన్నను ఆదర్శంగా తీసుకుని ప్రజలకు ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రెసిడెంట్ వాకిటి అంజనేయులు చెనమోని సత్యం రిపోర్టర్ మహేష్ లక్ష్మయ్య సహదేవ్ శోభన్ చెన్నకేశవులు సైదుల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

